జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 177 విశాఖపట్నం | ఆదివారం 26 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00



# క్యాబినేట్‌లో మార్పులకు జగన్ అడుగులు

అమరావతి, : మంత్రివర్గంలో స్వల్ప మార్పుల దిశగా ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారా..రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మరికొన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని యోచిస్తు న్నారా.. గతంలో పార్టీ విధేయులకు పట్టం కడతానని ఇచ్చిన హామీ మేరకు కొత్త ఎమ్మెల్సీలకు అవకా శం కల్పించబోతున్నారా.. అని అంటే పార్టీ వర్గాల్లో అవుననే సమా ధానం వినిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల తరువాత సీఎం జగన్ తన కేబినెట్‌లో నలుగురిని తొలగించి ఆస్థానంలో మండలి నుండి మరో నలుగురికి అవకాశం కల్పించేదిశగా ఆలోచిస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరుగు తోంది. దీంతో ఆ నలుగురు ఎవర న్న ఉత్కంఠ ఇటు పార్టీలోనూ, అటు మంత్రివర్గంలోనూ నెలకొంది. అయితే, గత ఏడాది మంత్రివర్గాన్ని పూర్తిగా రద్దుచేసి కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసిన సీఎం జగన్ ఎన్నికల వరకూ ఇదే టీం ఉ ంటుందని గతంలోనే ప్రకటించా రు. అయితే, రాష్ట్రంలోని కొంత మంది మంత్రులపై తరచుగా ఫిర్యాదులు వస్తుండటం, మరి కొంతమంది సీఎం జగన్ వేగాన్ని అందుకోలేకపోతుండటం తదితర కారణాలు వెరసి రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు చెందిన మంత్రుల్లో నలుగురిని మార్చాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, ఆ నలుగురి స్థానంలో ఎమ్మెల్యేలు కాకుండా కొత్తగా మండలిలో అడుగుపెట్టబోతున్న ఎమ్మెల్సీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతు న్నారు. ఇప్పటికే మండలి అభ్యర్థుల ఎంపికలో బీసీ మార్కు చూపిన సీఎం జగన్ మంత్రివర్గ మార్పులు చేపడితే నాలుగు స్థానాల్లో రెండు స్థానాలు బీసీ సామాజికవర్గానికే ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోం ది. మరో రెండు స్థానాల్లో కాపు, కమ్మ సామాజికవర్గాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆదిశగా ఆయన కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**నలుగురుకి మూడింది**

2019 మే 30వ తేదీ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీఎం జగన్ జూన్ 8వ తేదీ 25 మంది మంత్రులతో తన కేబినెట్‌ను ఏర్పాటు చేశారు. ఆసందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకార సభలో సీఎం జగన్ మాట్లాడుతూ, రెండు న్నరేళ్లపాటు ఇదే టీం కొనసాగు తుందని, తరువాత మరికొంత మందికి అవకాశం కల్పించే క్రమంలో మరో రెండున్నరేళ్లు ఎన్నికల టీంకు అవకాశం కల్పిస్తానని హామీ ఇవ్వడంతోపాటు గత ఏడాది ఏప్రిల్‌లో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. వాస్తవానికి రెండున్నరేళ్ల లోపే మార్పులు చేయాల్సినప్పటికీ మరో ఆరు నెలలు అదనంగా అవకాశం కూడా ఇచ్చారు. అయితే, గత ఏడాది ఏప్రిల్‌లో ఏర్పాటైన మంత్రివర్గం ఎన్నికల వరకూ పనిచేస్తుందని సీఎం జగన్ స్వయంగా చెప్పారు. అయితే, వారిలో కొంత మంది సీఎం జగన్ సూచించిన విధంగా ఎన్నికల వేగాన్ని అందుకోలేక పోవడం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లక పోవడం తదితర కారణాలు వెరసి రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రితోపాటు కోస్తాలోని అమరావతి రాజధాని పరిధిలో మరో మంత్రి, గోదావరి జిల్లాల పరిధిలో ఒకరు, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మరో మంత్రిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. శాఖల పరిధిలో వారు పట్టు సాధించకపోవడం ఆయా శాఖల పరిధిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండ టంతో సీఎం జగన్ ప్రత్యేకంగా ఆనలుగురినే తొలగించాలని నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

(మిగతా 2లో..)

# రిటైర్మెంట్‌పై పరోక్ష వ్యాఖ్యలు చేసిన సోనియా గాంధీ



రాయ్‌పూర్: రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకునే ఆలోచనలో సోనియా గాంధీ ఉన్నట్లు తెలుస్తోంది. చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మాట్లాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2004, 2009లో తమ పార్టీ విజయం సాధించడం తనకు ఎనలేని సంతృప్తిని ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కానీ భారత్ జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగుస్తుందని, ఆ యాత్ర తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీకి అదే టర్నింగ్ పాయింట్ అవుతుందని సోనియా గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, దేశానికి ఇది సవాళ్లతో కూడుకున్న సమయం అని, ఎందుకంటే బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు దేశంలో అన్ని సంస్థల్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. కొంత మంది వ్యాపారవేత్తలకు మద్దతు ఇవ్వడం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నట్లు ఆమె చెప్పారు. సామరస్యం, సహనం, సమానత్వం కోసం దేశ ప్రజలు ఎదురుచూస్తున్నట్లు భారత్ జోడో యాత్రతో తెలిసిందని సోనియా అన్నారు.

# రాష్ట్రపతిని కలిసిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్



ఢిల్లీ: ఏపీ నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాదపూర్వకంగా పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశం కాను న్నారు. ఈ మేరకు మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో గవర్నర్ నజీర్ సమావేశమయ్యారు. సాయం త్రం 6:15కు ఉప రాష్ట్రపతి జగ్‌దీవ్ ధన్‌ఖడ్‌ను కలవనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమవుతారు. అనంతరం సాయంత్రం 6:30 గంటలకు కేంద్ర హౌం మంత్రి అమిత్ షాతో నజీర్ భేటీ కానున్నారు.




# నితీష్‌కు శాశ్వతంగా తలుపులు మూసేశాం..





లారియా: ప్రధాన మంత్రి కావాలనే కోరికతో బీజేపీతో తెగతెంపులు చేసుకుని కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ తో బీహార్ సీఎం నితీష్ చేతులు కలిపారని హోం మంత్రి అమిత్‌షా అన్నారు. జేడీయూ, ఆర్జేడీలది అపవిత్ర కూటమిగా అభివర్ణించారు. నితీష్ కుమార్‌కు శాశ్వతంగా బీజేపీ తలుపులు మూసేసిందనిచెప్పారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా చేసేందుకు జేడీయూ సుప్రీం అంగీకరించారని చెప్పారు. వెస్ట్ చంపరాన్ జిల్లాలోని లారియాలో శనివారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, బీహార్‌ను ఆటవిక రాజ్యంగా నితీష్ మార్చేశారని ఆరోపించారు. ఎప్పటికప్పుడు మనసు మార్చుకునే నితీష్‌తో భాగస్వామ్యంపై విసుగెత్తిపోయామని, ఇక ఎప్పటికీ ఆయనకి బీజేపీలో చోటు లేదని స్పష్టం చేశారు. ''జయప్రకాష్ హయాం నుంచి ఆయన (నితీష్) కాంగ్రెస్, జంగిల్ రాజ్‌పై పోరాడారు. ఇప్పుడు లాలూ ఆర్జేడీ, సోనియా గాంధీ కాంగ్రెస్‌తో ఆయన చేతులు కలిపారు. ప్రధాన మంత్రి పదవి కావాలనే ఆశతో అభివృద్ధి వాది నుంచి అవసరవాదిగా మారారు'' అని అమిత్‌షా విమర్శలు గుప్పించారు. బీహార్ పరిస్థితి బాగోలేదని, శాంతిభద్రతలు లేవని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే జర్నలిస్టులను చంపుతున్నారని, నితీష్ మాత్రం చూస్తూ ఊరుకుంటున్నారని అన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పాపులర్ ఫ్రండ్ ఆఫ్ ఇండియాను ప్రధాన మంత్రి నిషేధించారని గుర్తుచేశారు. బీహార్‌లో ఆటవిక పాలనకు చరమగీతం పాడాలంటే ఒకే మార్గం ఉందని, మూడింట రెండు వంతుల మెజారిటీ తిరిగి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని అన్నారు. బీహార్‌లో ప్రతి రోజూ ఏదో ఒక హత్య, అత్యాచారం వార్తలు వెలుగుచూస్తు న్నాయని, నితీష్ కుమార్‌కు, ఆయన ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.

**మాట నిలుపుకొన్న మోదీ..**

గత బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకుందని, అయినప్పటికీ ప్రధానమంత్రి ఇచ్చిన మాట కోసం మరోసారి నితీష్‌ను ముఖ్యమంత్రిని చేశారని అమిత్‌షా అన్నారు. బీహార్ వెనుకబాటు తనాన్ని నితీష్, లాలూ ఎప్పటికీ పోగొట్టలేరని, రాష్ట్రంలో బీజేపీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఇదే తగిన తరుణమని అన్నారు. ఇందువల్ల లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయానికి మార్గం సుగమమవుతుందని చెప్పారు.

సుమారు అరగంట సేపు చేసిన ప్రసంగంలో సర్జికల్ దాడులు, బాలాకోట్ వాయుదాడులు, 370 అధికరణ రద్దు, ఇస్లామిక్ సంస్థ పీఎఫ్ఐపై నిషేధం వంటి అంశాలను అమిత్‌షా ప్రస్తావించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# సాఫ్ట్‌వేర్ సాయంతో బీపీ, షుగర్, రిపోర్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 25, :ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాబోయే రోజుల్లో థర్మల్ స్క్రీనింగ్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. అంతే కాకుండా ముఖం చూసే బీపీ, షుగర్ ఎంతుందో చెప్పేసే రోజులు వస్తాయని ప్రముఖ డయాగ్నొస్టిక్ సెంటర్ ఆర్కా ల్యాబ్ సీఈవో గాయత్రి తెలిపారు. ఇకపై శరీరానికి సూది గుచ్చకుండా, రక్తపు బొట్టు బయటకు రాకుండా వ్యాధి ఏంటో నిర్ధారణ చేయవచ్చన్నారు. ఇలాంటి నూతన టెక్నాలజీ హైదరాబాద్‌లో అందుబాటులోకి వచ్చింది. థర్మల్ స్క్రీనింగ్ డివైజ్ పరికరంతో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులను సులువుగా గుర్తించవచ్చని సీఈవో గాయత్రి తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో డివైజ్ తయారీ, వీటి వినియోగానికి అవసరమైన సాంకేతికతను బెంగళూరు కేంద్రంగా అందిస్తున్నట్టు చెప్పారు. నిల్చున్న చోటే ముఖ కదలికలను కెమెరా రికార్డు చేసి వాటిని ఎనలైజ్ చేసేందుకు రూపొందించిన సాఫ్ట్‌వేర్ సాయంతో బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కిమ్స్‌తోపాటు మరికొన్ని సెంటర్లు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు క్లినిక్‌ల ద్వారా ఈ సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 4వేల మందికి థర్మల్ స్క్రీనింగ్ ద్వారా వైద్య పరీక్షలు చేయగా 91 శాతం కచ్చితమైన ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ నూతన డివైజ్ ద్వారా రూ.100-150 లోపే హెల్త్ రిపోర్టు పొందవచ్చని ఆమె తెలిపారు.

## మరోసారి బంగారం స్వాధీనం

రంగారెడ్డి : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తుండగా ) దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడి నుండి 823 గ్రాముల బంగారం పట్టివేసారు. నిందితుడు బంగారాన్ని పేస్ట్ గా మార్చి లో దుస్తుల్లో అమర్చుకొని వచ్చినట్లు గుర్తించారు. ) పట్టుబడిన బంగారం విలువ 45 లక్షలు ఉంటుందని అధికారులు ప్రకటించారు.

## నెల్లూరు నగరంలోని కబాడీపాలెం చర్చిలో వింత

నెల్లూరుకబాడీపాలెం పరిశుద్ధ కానుక మాతచర్చి లో వింత సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శిలువకు వేలాడుతున్న యేసు క్రీస్తు బొమ్మ చేతులు కాళ్లు చేతుల నుంచి కారుతున్న రక్త దారలను తలపించే ద్రవాలు కారుతున్నాయి. వింతను చూసేందుకు జనాలు ఎగబడుతున్నారు. శిలువకు వెలాడ దీసి ఉన్న క్రీస్తు బొమ్మ చేతులు,కాళ్లకు దిగగొట్టిన మేకుల నుంచి ఎర్రటి ద్రవాలు కారుతున్నాయి. చర్చిలోకి ఇతరులను అనుమతించడంలేదు.

## 50 వేలు దాటిన టర్కీ భూకంప మృతుల సంఖ్య



అంకారా : ఫిబ్రవరి 6న తుర్కియే, సిరియాలో సెను భూకంపాలు వచ్చిన విషయం తెలిసిందే. 7.8 తీవ్రతతో నమోదైన భూకంపం వేలాది మందిని పొట్టన పెట్టుకుంది. లక్షలాది మందిని నిరాశ్రయులను చేసింది. ఈ భారీ భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు రెండు దేశాల్లో 50,000పైగా మృతి చెందారు. ఒక్క టర్కీలోనే 44,218 మంది మరణించినట్లు డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారులు శుక్రవారం వెల్లడించారు. అదే విధంగా సిరియాలో 5,914 మంది మతి చెందినట్లు తెలిపారు. దీంతో రెండు దేశాల్లో కలిపి మరణించిన వారి సంఖ్య 50 వేలు దాటింది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో 1,60,000 భవనాలు, 5,20,000 అపార్టుమెంట్లు ధ్వంసమవడం లేదా దెబ్బతినడం జరిగిందని అక్కడి ప్రభుత్వాలు వెల్లడించాయి. అయితే ఇంతటి విషాదం తర్వాత కూడా టర్కీలో పలుమార్లు మళ్లీ భూకంపాలు నమోదవ్వడం గమనార్హం.



**గుంటూరు నగరంలో ఏ టి అగ్రహారం లో ఉన్న ఏపీ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ కి గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సందర్శన అవకాశం ఉన్నందున ముందుగా పాఠశాలను సందర్శించిన గుంటూరు మండల విద్యశాఖ అధికారి S.M.M అబ్దుల్ ఖుద్దుస్ తగు సూచనలు ఇచ్చారు . అందులో 6 వ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ కరెక్షన్ చెక్ చేసిన తరువాత విద్యార్థి తల సరిగా దువ్వుకోక పోవటం తో స్వయంగా తల దువ్వటం జరిగింది.**

# తొలి వంశ వైద్య అవార్డులు పలువురు ఆంధ్రప్రదేశ్ వాసులు కైవసం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 25 : స్థానిక ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద వైద్య అసోసియేషన్ వారు విడుదల చేసిన ప్రకటన లో తరతరాలుగా ఎన్నో అడ్డంకులు ఎదురైనా ప్రాచీన విజ్ఞానాన్ని పెంపొందించుకున్న వైద్యుల కృషికి ప్రతిఫలంగా శ్రీ ఆయుర్వేద సంస్థ వంశ వైద్య అవార్డులను చెన్నై నగరంలో నిర్వహించారు అని ప్రతిష్టాత్మకమైన అవార్డులు జీవనశైలి రుగ్మతలకు నివారణ ఔషధం మరియు ప్రాణాంతక వ్యాధులకు సమయ-పరీక్షించిన నివారణల మిశ్రమంగా ఆయుర్వేదం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయి. వంశ వైద్య అవార్డులను తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ మెడికల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుధా శేషయ్యన్ అందజేశారు. ప్రముఖ జ్యూరీ ఎంపిక చేసిన వంశ శ్రీ, వంశ రత్న మరియు భైసజ్య విభూషణ్ అవార్డులను ఎంపికైనా వారికి ప్రదానం చేశారు. వంశ శ్రీ, వంశ రత్న, భైసజ్య విభూషణ్, వంశ విభూషణ్, భైసజ్య భూషణ్, వంశ భూషణ్ మరియు వంశోదయ అనే 7 విభాగాల కింద అవార్డులు పంపిణీ చేయబడ్డాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ దర్శకుడు ఆర్వీ ఉదయకుమార్ కరతాళధ్వనుల మధ్య అర్హులైన వారికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గౌరవ అతిథి డాక్టర్ సుధా శేషయ్యన్ మాట్లాడుతూ వంశ వైద్య అవార్డుల వెనుక ఉన్న ఆలోచనలను గుర్తిస్తూ విజేతలను అభినందించారు. డాక్టర్ జయశ్రీ దేశికాచారులు, శ్రీ ఆయుర్వేద పీఠాధిపతి మరియు వైద్యరత్న పండిట్ డి. గోపాలాచారులు యొక్క ప్రముఖ కుటుంబం నుండి ఐదవ తరం అభ్యాసకురాలు, ఆమె ఇద్దరు కుమారులు డాక్టర్ డి శ్రీ కృష్ణ మరియు శ్రీ డి శ్రీరంగాల సహకారంతో, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు అని ప్రకటన విడుదల చేశారు.

## విజ్ఞాన్ నిరులాలో జాతీయ స్థాయి ప్రాజెక్టు ఎక్స్ పో



గుంటూరు. ఫిబ్రవరి 25. ( ప్రజాపాలన ప్రతినిధి): గుంటూరు, పలకలూరు రోడ్ లోని విజ్ఞాన్ నిరులా ఇంజనీరింగ్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో జాతీయ స్థాయి ప్రాజెక్టు ఎక్స్ పో ప్రదర్శన్-2023 నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా. పి. రాధిక తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిహెచ్ఈఎల్ సంస్థ డైరెక్టర్ శివ మకుటం విచ్చేసి ప్రోజెక్ట్ ఎక్స్ పోను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొని.. సుమారు 200 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివ మకుటం మాట్లాడుతూ వ్యవసాయం, స్త్రీ రక్షణ, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ మోటర్స్ ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శన్ - 2023 నిర్వాహకురాలు ఇసిఇ విభాగాధిపతి శ్రీమతి డా. జి. సంధ్య పాల్గొన్నారు.

# ఆగని... ఆదానీ బ్లడ్ బాత్....



ముంబై, ఫిబ్రవరి 25, :అదానీ గ్రూప్ మీద హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వేసిన బాంబ్ షెల్ వేడికి, కేవలం ఒక నెల రోజుల్లోనే ఇన్వెస్టర్ల సంపద రూ. 12 లక్షల కోట్లు ఆవిరైంది. అదానీ స్టాక్స్ వాటి 52 వారాల గరిష్ట స్థాయుల నుంచి 84% వరకు పడిపోయాయి. అదానీ గ్రూప్‌లోని మొత్తం 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్క నెలలో 62% తగ్గి రూ. 7.32 లక్షల కోట్లకు దిగి వచ్చింది. 2023 జనవరి 24న నివేదిక విడుదలైనప్పుడు, గౌతమ్ అదానీ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్‌లో పతనం ఫలితంగా ఆయన వ్యక్తిగత సంపద కూడా హరించుకుపోయి, ఇప్పుడు 29వ స్థానానికి పడిపోయారు. షేర్లను విడివిడిగా చూస్తే... అదానీ గ్రీన్ ఎనర్జీ స్క్రిప్ తన 52 వారాల గరిష్ట స్థాయి నుంచి 84% పడిపోయి, మొత్తం గ్రూప్‌లో పరమ చెత్త పనితీరును ప్రదర్శించింది. 5% నష్టంతో, రూ. 486.75 వద్ద లోయర్ సర్క్యూట్ పరిమితిలో ఆగిపోయింది. ఇది ఒక సంవత్సరం (52 వారాల) కొత్త కనిష్ట స్థాయి కూడా. అదానీ ట్రాన్స్‌మిషన్ కూడా తన ఒక సంవత్సర గరిష్ట స్థాయి నుంచి 83%, అదానీ టోటల్ గ్యాస్ షేర్లు ఒక సంవత్సర గరిష్ట స్థాయి నుంచి 81% తగ్గాయి. ఇవాళ ఈ రెండు స్క్రిప్‌లు 5% లోయర్ సర్క్యూట్‌లలో లాక్ అయ్యాయి. స్టాక్‌లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో రూ. 20,000 కోట్ల ఈఖూని ఉపసంహరించున్న గ్రూప్ ఫ్లాగ్‌షిప్ ఎంటిటీ అదానీ ఎంటర్‌ప్రైజెస్, తన 52 వారాల గరిష్ట స్థాయి విలువలో ఇప్పటి వరకు 67% కోల్పోయింది. గ్రూప్ క్యాష్ కౌ అయిన అదానీ పోర్ట్స్ షేర్లు కూడా 52 వారాల గరిష్ట స్థాయి నుంచి 43% నష్టపోయాయి. ఈ రోజు మాత్రం 1% పెరిగి రూ. 559 వద్ద ట్రేడవుతున్నాయి. ఈ నెల రోజుల్లో హిండెన్‌బర్గ్ నివేదిక సృష్టించిన రగడ అంతా ఇంతా కాదు. ఈ విషయం మీద చర్చకు విపక్షాల పట్టుతో పార్లమెంటు మార్మోగిపోయింది. సుప్రీంకోర్టులోనూ చాలా కేసులు నమోదయ్యాయి, ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం నేపథ్యంలో, మార్కెట్ అస్థిరత నుంచి పెట్టుబడిదార్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి, రెగ్యులేటరీ విధానాలను బలోపేతం చేయడానికి ఒక నిపుణుల కమిటీని తామే ఏర్పాటు చేస్తామని సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రకటించింది. బద్ధలైన అగ్నిపర్వతాన్ని శాంతింపజేయడానికి అదానీ గ్రూప్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా... అదానీ గ్రూప్ కొన్ని రుణాలను ముందస్తుగా చెల్లించింది. కంపెనీల బ్యాలెన్స్ షీట్, బిజినెస్ మోడల్స్‌లో బలం గురించి వీలైనప్పుడల్లా మాట్లాడుతూ, ఇన్వెస్టర్ల బీపీని కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తోంది. గౌతమ్ అదానీ కూడా రంగంలోకి దిగి తన వంతు ప్రయత్నం చేశారు. అయితే, పెట్టుబడిదార్లకు అదానీ గ్రూప్ మీద నమ్మకం కనిపించడం లేదని పడిపోతున్న షేర్ ధరలు నిరూపిస్తున్నాయి. పడిపోతున్న కత్తుల్లాంటి అదానీ స్టాక్స్‌ను పట్టుకున్న ఇన్వెస్టర్లు కూడా తమ చేతులకు తీవ్ర గాయాలు చేసుకున్నారు. గత నెల రోజుల్లో నిఫ్టీ 3% పైగా పతనమైంది. ఈ పాపంలో అదానీ సంక్షోభం కూడా ఒక కారణంగా మారింది. అదానీ కంపెనీలకు బ్యాంకులు అప్పులు ఇచ్చిన ఫలితంగా, నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ గత నెల రోజుల్లో 6% పైగా నష్టపోయింది. బ్యాంకింగ్ వ్యవస్థపై బ్రోకరేజీలు, ఎనలిస్టులు సానుకూలంగా ఉన్నా ఇన్వెస్టర్లను భయం వదిలిపెట్టలేదు.

## హత్య కేసులో ఆరు మంది అరెస్టు

బద్వేలు :తన మాట వినడం లేదని ప్రొద్దుటూరు పట్టణం సంజీవనగర్ కాలనీకి చెందిన చిన్న మూయల రామాంజనేయులు 36 అనే యువకుడ్ని హత్య చేసినఆరు మందిని బద్వేలు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు శనివారం బద్వేలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మైదుకూరు డిఎస్పి వంశీధర్ గౌడ్ బద్వేలు రూరల్ సీఐ హనుమంతు నాయక్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు నాలుగు రోజుల క్రితం వీరు రామాంజనేయులు హత్య చేశారు ప్రొద్దుటూరు పట్టణం సంజీవ నగర్ చెందిన రామాంజనేయులు ను ఈనెల 16వ తేదీ గోపవరం మండలం సోమేశుల ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో జరిగే చేపల వేటకు పిలుచుకుపోయారు వీరంతా ఒక క్యాంపులో ఉండేవారు క్యాంపులో నాగేశ్వరరావు పెద్దగా ఉండేవాడు ఇతని స్వగ్రామం ప్రకాశం జిల్లా కొత్తపేటనాగేశ్వరరావు చెప్పిన మాట రామాంజనేయులు వినేవాడు కాదు ఇలాగే ఉంటే క్యాంపులో ఎవరు కూడా మాట వినరని ఇతరులు చెప్పడం జరిగింది దీంతో నాగేశ్వరరావు రామాంజనేయులు ను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు అనుకున్న ప్రకారం నాగేశ్వరావు సుధాకర్లు రామాంజనేయులు గొంతుకు తాడు బిగించి చంపేశారు .

## రోడ్డు ప్రమాదంలో చిన్నారికి గాయాలు




గోకవరం ప్రజా పాలన పిబ్రవరి 25 :కామరాజుపేట గ్రామానికి చెందిన వీరమల్ల రాజు సుజాత కి కుమార్తె చిన్నారి రోడ్డు ప్రమాదంలో గాయపడింది దీనికి సంబంధించిన వివరాలు ఈలా ఉన్నాయి మండల కేంద్రమైన గోకవరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల మెయిన్ రోడ్డుపై చిన్నారి పాప రోడ్డు దాటుతుండగా కొత్తపల్లి నుండి కోరుకొండ వైపు వెళ్తున్న బొలెరో వాహనం పాపను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది పాపను తక్షణమే గోకవరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించిన అనంతరం మరింత మెరుగైన వైద్యం కోసం పాపను రాజమండ్రికి తరలించారు సంబంధిత సంఘటనపై గోకవరం పోలీసులు బొలెరో వాహనం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## క్యాబినేట్‌లో మార్పులకు జగన్ అడుగులు

**(మొదటి పేజీ తరువాయి)**

వాస్తవానికి మంత్రివర్గంలో మార్పులు చేసే ఆలోచన సీఎం జగన్‌కు లేనప్పటికీ కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినస్థాయిలో లేకపోవడంతో ఆయన ఆదిశగా నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

**మండలి నుండే ఆ నలుగురు**

గతంలో సీఎం జగన్ శాసన మండలి నుండి ఇద్దరికి మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. అయితే, వారిద్దరికి రాజ్యసభలో అవకాశం కల్పించి ఢిల్లికి పంపారు. దీంతో మండలి నుండి జగన్ కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మండలి ఎన్నికలకు సంబంధించి మార్చి 16వ తేదీ ఫలితాలు వెలువడనున్నాయి. ఈనేపథ్యంలో మంత్రివర్గంలో మార్పులు చేపట్టే క్రమంలో మండలి నుండే ఆనలుగురికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సీఎం జగన్ యోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో 23 స్థానాలకు సంబంధించి మూడు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రులు, 9 స్థానిక సంస్థల కోటాతోపాటు ఏడు ఎమ్మెల్యే, రెండు గవర్నర్ కోటాలో నామినేట్ చేయనున్నారు. ఆయా స్థానాలకు సంబంధించి మార్చి 29, మే 1వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీలకు పదవీ కాలం ముగియనుంది. కొత్తగా గెలుపొందేవారు ఆతరువాతే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఈనేపథ్యంలో మండలి ఫలితాల తర్వాత మంత్రివర్గంలో మార్పులు చేపడతారా..లేక ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మార్పులు చేర్పులకు నిర్ణయం తీసుకుంటారా అనేది వేచి చూడాల్సి ఉంది.

## ఎదురు కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి

సుక్మా :చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్ల అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్కౌంటర్ లో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. సుకుమా జిల్లా జేగురుగొండ,కుందేడ్ మధ్య అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో డీఆర్జీ జవాన్లు మృతి చెందారు. వారంతా కూంబింగ్ కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘటన చోటు చేసుకుంది. మృతులు ఏఎస్సై రామ్ సింగ్, అసిస్టెంట్ కానిస్టేబుల్ కుంజం జోగా, వంజం బీమా గా గుర్తించారు. సుక్మా జిల్లా ఎస్పీ సునీల్ శర్మ ఎన్కౌంటర్ ను ధ్రువీకరించారుర.

## పత్రికా ప్రకటన

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాచవరం గ్రామ కాపురస్తురాలు పేర్లి రత్నకుమారి, భర్త పేర్లి రవికుమార్, వయస్సు 45 సం.లు అను నేను ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని లోగడ నా తండ్రిగారైన మిక్కిలి యోహాము, దాసరి ఆరోగ్యమ్మ వద్ద నుండి ది.13.11.2002న డాక్యుమెంట్ నెం.2165/02 పొన్నూరు యస్.ఆర్.ఓ.లో రిజిష్టరు పొంది తదుపరి నాకు ది.29.12.2022న డాక్యుమెంట్ నెం.6501/2022 రీత్యా నాకు గిఫ్ట్‌డీడ్ వ్రాసినారు. నేను గృహ నిర్మాణము కొరకు కెనరా బ్యాంకు, ములుకుదురు బ్రాంచినందులోను కొరకు దరఖాస్తు చేసియున్నాము. దానిపై అనగా దిగువ షెడ్యూలు గురించి ఎవరికైనా ఏ విధమైన ఆక్షేపణలు, అభ్యంతరాలువున్న యెడల నాకు స్వయముగాగాని, న్యాయవాది ద్వారా గాని ఆక్షేపణలు 15 రోజులోపు తెలియపర్చవలెను. లేని యెడల మీ యొక్క ఆక్షేపణలు తదుపరి చెల్లవేరవు.

షెడ్యూల్

గుంటూరు జిల్లా,పొన్నూరు సబ్ -డీ ఇలాకా, మాచవరం గ్రామ సర్వే నెం.227/15రు దాఖలా 215.28 చ.గ.మింజుమలె య 4.09 సెంట్లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:

తూర్పు: పంచాయతీ బజారు హద్దు. 35 1/2 లింకులు
దక్షిణం: మిక్కిలి సుజ్ఞానమ్మగారి స్థలం హద్దు. 132 లింకులు
పడమర: పెనుమాల జయంనందంగారి స్థలం హద్దు. 136 లింకులు
ఉత్తరం: గోవాడ తులశమ్మ స్థలం హద్దు. 36 1/2 లింకులు

మాచవరం,
తేది: 25/02/2023

**ఇట్లు**
**( పేర్లి రత్నకుమారి)**
**సెల్: 8142023410**

# పలనాటి తిరుమల ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి

**ముఖ మండప నిర్మాణ మిగిలిన పనులకు నిధులు మంజూరు**

**ఎన్నో విశిష్టత కలిగిన నేతి వెంకన్న స్వామిని దర్శించుకోవడం అదృష్టం**

**డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ**

**నేతి వెంకన్న స్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి**

**అన్ని రోజుల్లోనూ సందర్శకులు వచ్చేలా వనరులు, వసతుల ఏర్పాటు**

**నాలుగు వారాల తిరణాళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం**

**మొదటి శనివారం ఉత్సవాల్లో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి**



దేవరంపాడు (రాజుపాలెం) :ప్రజాపాలన ప్రతినిధి:రాజుపాలెం మండలం దేవరంపాడు లో స్వయంభుగా వెలసిన నేతి వెంకన్న స్వామి ఆలయానికి ఎన్నో ప్రతిష్టత లు ఉన్నాయని, తొలి శనివారం తిరుణాళ్ల వేడుకల్లో పాల్గొనడం ఆ స్వామి వారి వరం గా భావిస్తున్నా నని రాష్ట్ర డిప్యూటీ సీఎం, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబుతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారితోపాటు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లా కలెక్టర్ లో తోటి శివశంకర్ లు ఉన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో ముఖ మండపం నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ. 99 లక్షల నిధులు మంజూరు చేశామని ముఖ మండపం మిగిలిన నిర్మాణం పూర్తయ్యే వరకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని ప్రకటించారు. నేతి వెంకన్న స్వామి ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రత్యేకమైనదిగా అనేక విశిష్టలు ఉన్నాయన్నారు. స్వయంభుగా వెలవడం, స్వామి వారి తిరుణాల వేడుకలు నాలుగు శనివారాలపాటు జరగటం, గర్భగుడి పై భాగం తెరిచి ఉండటం, సూర్యకిరణాలను తాకి స్వామివారు మత్స్య అవతారంలో దర్శనం ఇవ్వటం వంటి అనేక ప్రత్యేకతలు కలిగి ఉండటం విశేషం అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కూడా నిధులు మంజూరుకు సహకరిస్తామన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ,కంకణబద్ధులై ఆలయాన్ని గతంలో ఎవరూ, ఎన్నడు చేయని రీతిలో అభివృద్ధి చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. అంబటి కృషికి సహకరిస్తామన్నారు.రాష్ట్ర జలవనుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు మాట్లాడుతూ తిరుణాల వేడుకల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజు స్వామివారిని విశేష సంఖ్యలో భక్తులు సందర్శించుకునేలా అవసరమైన అన్ని వనరులను, వసతులను ఏర్పాటు చేసి తిరుమల తిరుపతి దేవస్థానం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో, భక్తి ప్రపత్తులతో కృషి చేస్తున్నామన్నారు. దాతలు కూడా సహకరించి పారదర్శకంగా జరుగుతున్న అభివృద్ధికి నిధుల తోడ్పాటు అందించాలన్నారు. పూజా కార్యక్రమాల్లో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, డీఎఫ్ఓ రామచంద్రరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత, మండల కన్వీనర్ లు ఏపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, రాయపాటి పురుషోత్తం, నాయకులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, అచ్యుత శివప్రసాద్, పులిబండ్ల అశోక్,ఆలయ కమిటీ సభ్యులు అంబటి బ్రహ్మయ్య,, దేవస్థాన ప్రత్యేక అధికారి లీలావతి , ఈవో గుర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దిశ చేతన అవగాహన సదస్సు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు శనివారం జగ్గంపేటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు జగ్గంపేట ఎస్ఐ సిహెచ్. విద్యాసాగర్ ఆధ్వర్యంలో దిశ చేతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దిశ చేతన అవగాహన సదస్సుల ద్వారా బాలికలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అమ్మాయిలు లైంగిక వేధింపులపై అప్రమత్తం గా ఉండాలన్నారు.అదేవిధంగా బాలికలపై లైంగిక వేధింపులకు గురి కాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు.చిన్న వయసులో పిల్లలకు బాల్య వివాహాలు చేయడం వలన భవిష్యత్ లో వచ్చే సమస్యలు, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫేస్బుక్, వాట్సప్ సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయడానికి దూరంగా ఉండాలన్నారు. ప్రేమా,పెళ్ళి పేరుతో మోసాలు వంటివి జరగకుండా ముందుగానే పిల్లలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా దిశ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు,సిబ్బంది, సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) :పార్టీని మరింత బలోపేతం చేసేదిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి జిల్లా యువత అధ్యక్షుడిగా నియమితులైన కుంచిలపల్లి విన్ స్టన్ బాబు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పదవులు దక్కించుకున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీకి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కూడా అధిష్టానం గుర్తిస్తుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు. పార్టీ పరంగా అనుబంధ విభాగాల కమిటీలను కూడా ఏర్పాటుచేసి పార్టీ శ్రేణులను మరింతగా ఉత్సాహపరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలా బత్తుల మైఖేల్ రాజు, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం



గోకవరం ప్రజాపాలన ఫిబ్రవరి 25: మండల కేంద్రం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేస్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఋషిశ్వరరావు అన్నారు. శనివారం గోకవరంలో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను డిఇ ఋషిశ్వరరావు, ఏఈ శేషగిరిరావు స్వయంగా వచ్చి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి ఐదు కోట్ల 99 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులను చేయడంలో కొంత జాప్యం జరిగినప్పటికీ మరో ఆరు నెలల కాలంలో మొదటి ఫ్లోర్ కు స్లాబు వేసి ఆస్పత్రి లోపల గదులు అన్ని తీర్చిదిద్ది ఆసుపత్రికి అప్పగిస్తామన్నారు. ఫస్ట్ ఫ్లోర్ పనులను పూర్తయిన వెంటనే మేడపైన సెకండ్ ఫ్లోర్ పనులను చేపడతామన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా సక్రమంగా ఆసుపత్రిని ఆధునిక పద్ధతుల్లో పూర్తిచేసి అప్పగిస్తామన్నారు. ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ లో గైనకాలజీ వార్డు, డెంటల్ వార్డు, ప్రియాడిక్ వార్డు, ఆర్థోపెడిక్ వార్డు, ఆపరేషన్ థియేటర్, ఐసోలేషన్ వార్డ్ వంటి విభాగాలతో ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సామాజిక సేవా దృక్పథం అభినందనీయం: వేటపాలెం జడ్పీటిసి బండ్ల తిరుమలాదేవి



వేటపాలెం, ఫిబ్రవరి 25, ప్రజాపాలన : పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ సామాజిక సేవాదృక్పథం ప్రశంసనీయమని, వేట పాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి అన్నారు. నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో, వేటపాలెం మండలం పందిళ్ళ పల్లిలో నిర్వహించిన, పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ వారి మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరా న్ని వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, స్థానిక నేతలు ప్రముఖులతో కలిసి సందర్శిం చారు. పీపుల్స్ ట్రామా హాస్పిటల్ వారు, ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్న తీరును చూసి మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి తిరుమలాదేవి మాట్లాడుతూ, వ్యాపార దృక్పధంతో కాకుండా, సామాజిక సేవే లక్ష్యంగా, సామాజిక సేవా దృక్పథంతో, పీపుల్స్ ట్రామా అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారు ఎంతో విలువైన వైద్య పరీక్షలను, హాస్పిటల్లో నిరంతరం ఎంతో బిజీగా ఉండే, అత్యంత నిష్ణాతులైన వైద్య నిపుణులచే, ఉచితంగా వైద్య సేవలు అందించటం నిజంగా అభినందించాల్సిన అంశం అన్నారు. ఉచిత వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను, వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.వైద్య శిబిరం నందు, బి.పి. షుగర్, గుండె సంబంధిత మొదలగు రకముల, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్యశిబిరానికి విశేషంగా స్పందించి, పెద్ద సంఖ్యలో హాజరైనవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, తగిన ఏర్పాట్లు చేశారు. కార్య క్రమంలో పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## టర్కీ భూకంప బాధితులకు చీరాల రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల చేయూత



చీరాల, ఫిబ్రవరి 25, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో, టర్కీ భూకంప బాధితులకు చేయూ తను అందించారు. రూ.45 వేల విలువైన మందు లు(మెడిసిన్), పసిపిల్లల ఆహారం, సెరిలాక్, చిక్కీలు, ఋతు క్రమ రుమాళ్లు (శానిటరీ నాప్కిన్స్) తదితర అత్యవసర వస్తు సామాగ్రిని, హైదరాబాద్‌లో టర్కీ దౌత్యవేత్తకి అందజేశారు. టర్కీ భూకంప బాధితులకు అందించేందుకు, టర్కీ దౌత్యవేత్తకు స్వయంగా, చీరాల ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి చేతుల మీదుగా అందజేయించామని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డా.బాబూరావు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ లు తెలిపారు.

## మురుగునీటి ముప్పు నుండి రక్షించండి మహాప్రభో..?: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి వినతి



చీరాల, ఫిబ్రవరి 25, ప్రజాపాలన : ఎత్తిపోతల పథకాల పరిధిలోని, పంట పొలాలు దెబ్బతినేందుకు కారణం అవుతున్న, స్ట్రెయిట్ కట్ లో కలుస్తున్న చీరాల మున్సిపల్ పరిధిలోని మురుగు నీటి ముప్పు నుండి, రక్షించండి మహాప్రభో అంటూ, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లాస్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశము కలెక్టర్ వారి కాన్ఫరెన్స్ హాలు నందు జరిగింది.ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, చీరాల మున్సిపాలిటీ పరిధిలోని మురుగునీరు విజయనగర్ కాలనీ సమీపంలోని, ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ దగ్గర కలుస్తున్నాయని, తద్వారా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై నిర్మించిన అక్కాయపాలెం, గవిని వారి పాలెం, ఎత్తిపోతల పథకం ఉన్నాయని, ఈ మురుగు నీరు కలుస్తుండటం వలన సుమారు 5 వేల ఎకరాల పంటలు పాడైపోతున్నాయ న్నారు. అంతేకాకుండా భూములు సవుడు బారిపోతున్నాయని, విజయనగర్ కాలనీ, ఐక్యనగర్ పరిధిలోని, పాడి గేదెలు ఈ మురుగు నీరు తాగి అనారోగ్యం పాలై చనిపోవటం, లేదా వ్యాధుల బారిన పడుతున్నాయని వివరించారు. కనుక మురుగు నీటిని దారి మళ్ళించేలా తగిన చర్యలు తీసుకోవాలని, లేదా మురుగు నీటిని శుద్ధి చేసిన తర్వాతే, వదిలేలా చూడాలని జిల్లాఅధికారులను కోరారు. సమావేశంలో కావూరి రమణా రెడ్డి, జిల్లా సభ్యులు పులి వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 26, ఫిబ్రవరి 2023

## పాలకుల చర్యలతో ఓడిన రాయలసీమ

రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించిన నీటి కంటే అధికంగానే కృష్ణ, తుంగభద్ర నదులలో సగటు ప్రవాహం ఉంది. కానీ రాయలసీమలో చట్టబద్ధ నీటి హక్కులున్న ప్రాజెక్టులు వాటికి కేటాయించిన నీటిని వినియోగించుకోలేకపోతున్నాయి. రాయలసీమ ప్రాజెక్టులకు సక్రమంగా నీరు అందాలంటే తుంగభద్ర, కృష్ణా నదిలో వచ్చిన నీటిని నిలుపుకోవడానికి రిజర్వాయర్ల నిర్మాణం, తగిన సామర్థ్యంతో కాలువల నిర్మాణం, చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలు చేపట్టాల్సి ఉంది. కానీ పాలకుల నిర్లక్ష్యంతో రాయలసీమ కరువు బారిన పడుతూనే ఉన్నది. నదిలో నీరు ఉన్నా, ఆ నీటిని వినియోగించుకొనడానికి ఉన్న అవకాశాలపై ప్రణాళికలు రూపొందించడంలో అంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ పూర్తిగా విఫలమయింది. పాలకులపై ఒత్తిడి పెంచడంలో రాజకీయ పార్టీలు విఫలమవడంతో రాయలసీమ వెనకబడింది. కాదు... ఓడిపోయింది. పాలకుల సాగునీటి విధానాల వలన ఈ ప్రాంత వాసులు వలసబాట పట్టడానికి గల కారణాలకు కర్నూలు పశ్చిమ ప్రాంత సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి దర్పణం పడుతుంది. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి వరప్రదాయిని తుంగభద్ర దిగువ కాలువ. ఈ ప్రాంతంలో 1.51 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణమైంది. 1945లో శంకుస్థాపన జరిగి, 1953లో నీటి విడుదల జరిగిన ఈ ప్రాజెక్టుకు తుంగభద్ర డ్యాం నుండి 24 టిఎంసిల నీటిని బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు కింద 50వేల ఎకరాలకు కూడా నీరు అందడం లేదు. తుంగభద్ర ఎగువ కాలువ బ్రాంచ్ కెనాల్ అయిన ఆలూరు కాలువ ద్వారా కర్నూలు పశ్చిమ ప్రాంతంలో 15వేల ఎకరాలకు నీటి కేటాయింపులు ఉన్నాయి. కానీ సగటున ఎనిమిది వేల ఎకరాలకు కూడా నీరు లభించడం లేదు. హంద్రీ నది మీద నిర్మించిన సంజీవయ్య సాగర్ ప్రాజెక్టు (జిడిపి) ద్వారా ఈ ప్రాంతంలో 24వేల ఎకరాలకు చట్టబద్ధ నీటి కేటాయింపులున్నాయి. కానీ గత పది సంవత్సరాలుగా 11వేల ఎకరాలకు కూడా నీరు లభించడం లేదు. ఈ ప్రాజెక్టుల ద్వారా నీరు పొంది లబ్ధి పొందిన రైతుల కంటే, నీరు వస్తుందని పంటలు వేసి నష్టపోయిన రైతులే ఎక్కువగా ఉన్నారు. అంతేకాకుండా తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ఉన్న వందలాది గ్రామాలు, పట్టణాలలో నివసిస్తున్న ప్రజలు వర్షాకాలంలో కూడా తాగునీటికి అలమటిస్తున్నారు. తుంగభద్రలో నీరు లేదా అంటే సగటున 150 టిఎంసిలు ఈ ప్రాంతం దాటి శ్రీశైలం రిజర్వాయర్ చేరుతున్నాయి. ఈ సంవత్సరం 596 టిఎంసిలు ఈ ప్రాంతం గుండా ప్రవహించి శ్రీశైలం రిజర్వాయర్ చేరాయి. ఈ నీటిని సక్రమంగా వినిగించుకునే విధానాలు రూపొందించడంలో పాలకులు విఫలం అయ్యారనడానికి ఇవి సజీవ సాక్ష్యాలు.కర్నూలు పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసల నివారణకు పందికోన ప్రాజెక్టు అత్యంత కీలకమైనది. కృష్ణా మిగులు జలాల మీద నిర్మించిన హంద్రీనీవా ప్రాజెక్టుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం అనుమతించింది. హంద్రీనీవా మొదటి ఫేజ్‌లో భాగంగా నిర్మించిన పందికోన రిజర్వాయర్ కింద 61,400 ఎకరాల ఆయకట్టు ఉంది. 2012లో జాతికి అంకితం చేసిన ఈ ప్రాజెక్టు నుంచి పది సంవత్సరాల తరువాత 20వేల ఎకరాలకు కూడా నీరు లభించడం లేదు. ఈ రిజర్వాయర్ కింద పూర్తి నీటి హక్కులను వినియోగించడానికి చేపట్టిన నిర్మాణ కార్యక్రమాలను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020లో జీఓ విడుదల చేసింది. ఈ నిర్మాణాలకు సంబంధించిన నూతన ప్రతిపాదనలను ఐదు సంవత్సరాల వరకు చేపట్టకూడదన్న నిబంధనను కూడా అందులో పొందుపరిచింది. ఈ చర్యలన్నీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకోవడానికి ప్రతిబంధకం అవడమే కాకుండా, విలువైన నీరు సముద్రం పాలౌతున్నది. గత పది సంవత్సరాలుగా సగటున 200 టిఎంసిల కృష్ణా జలాలు సముద్రం పాలౌతున్నాయి. ఈ సంవత్సరం సుమారు 1200 టిఎంసిల నీరు సముద్రం పాలయింది. చట్టబద్ధ నీటి హక్కులున్న ప్రాజెక్టుల స్థిరీకరణకు గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, తుంగభద్ర వరద కాలువ, సిద్ధేశ్వరం అలుగు లాంటి అనేక ప్రాజెక్టులకు విశ్రాంత సాగునీటి నిపుణులు సుబ్బరాయుడు ప్రతిపాదనలు చేసారు. కృష్ణా నది జలాల సక్రమ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కృష్ణా నది యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని చట్టం చేసింది. ఈ అంశాల పట్ల సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతే రాయలసీమ సాగునీటి హక్కులను సద్వినియోగం చేసుకోవచ్చు. కానీ ఈ ప్రతిపాదనల పట్ల పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు.రాయలసీమకు చట్టబద్ధ నీటి హక్కులున్న తుంగభద్ర దిగువ కాలువ, గాజులదిన్నె ప్రాజెక్టులతో సహా కేసీ కెనాల్, తెలంగాణలోని ఆర్‌డిఎస్ ప్రాజెక్టులకు సక్రమంగా తుంగభద్ర నది నుంచి నీటిని పొందడానికి వీలుగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కృషితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012లోనే సమగ్ర ప్రాజెక్టు నివేదికకు అనుమతులు లభించాయి. తెలంగాణను ఒప్పించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. అయితే జలవనరుల శాఖ అలక్ష్యంతో ఈ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అదేవిధంగా వేదవతి ఎత్తిపోతల పథకానికి 2019లో పాలనాపరమైన అనుమతులు లభించాయి. కానీ ఈ ప్రాజెక్టుకు అనుమతులు సాధించే దిశలో, దీని నిర్వహణ సామర్థ్యాన్ని మూడు టిఎంసిలకు తగ్గించారు. దీనిని ఎనిమిది టిఎంసిలకు పునరుద్ధరించి, వేదవతి పైన గూళ్యం వద్ద ఒక టిఎంసి సామర్థ్యంతో రిజర్వాయర్, తుంగభద్ర దిగువ కాలువ స్థిరీకరణకు చిన్న ఎత్తిపోతల పథకం చేపట్టాలన్న నిపుణల సూచనలను పరిగణనలోకి తీసుకోవడంలో జలవనరుల శాఖ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నది. హంద్రీనీవా ప్రాజెక్టుతో సహా, రాయలసీమలోని అనేక ప్రాజెక్టులకు, శ్రీశైలం రిజర్వాయర్ కింద త్యాగం చేసిన ప్రాంతానికి తాగు, సాగునీటిని అందించడానికి, ఈ రిజర్వాయర్ పూడికను నివారించి దాని జీవితకాలం పెంచే 'రాయలసీమ ప్రజల హృదయ స్పందన సిద్దేశ్వరం అలుగు' విషయంలో కూడా జలవనరుల శాఖ మొద్దునిద్ర పోతున్నది.కృష్ణా జలాల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం-2014 ప్రకారం కృష్ణా నది యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి. సహజ న్యాయసూత్రాలను అనుసరించి ఈ కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ కృష్ణా నదితో ఏ మాత్రం సంబంధం లేని విశాఖపట్నంలో ఈ కార్యాలయం ఏర్పాటుకు జలవనరుల శాఖ మొగ్గు చూపింది.కర్ణాటక రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టుల సాధనకు ఆ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, విజయాలను స్ఫూర్తిగా తీసుకొని మన రాష్ట్రం ముందుకు పోవాలని రాయలసీమ సమాజం ఆశిస్తున్నది. కర్ణాటక ప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించిన కార్యాచరణను అంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశితంగా పరిశీలించాల్సిన అవసరం వుంది. తుంగభద్ర నది కె-8 సబ్ బేసిన్‌లో కేటాయించిన నీటిలో అంతర్గతంగా సర్దుబాట్లతో బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు లోబడే కర్నాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు చేపట్టిందని కేంద్ర జలవనరుల శాఖ ఒక సమగ్ర నివేదికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2022లో పంపింది.

# విజ్ఞానపీఠంలో అజ్ఞాన హోమాలా ?

సైన్స్ రంగంలో పరిశోధనలు చేసి ఈ స్థాయికి చేరుకున్న యూనివర్శిటీ ఉన్నత అధికారులే...మానవ మరణాలకు యాగాలు విరుగుడని భావించే స్థితికి దిగజారితే ఇక సమాజానికి దిక్కెవరు? విద్యను కాషాయీకరణ చేయాలనే బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ భావజాల ప్రభావం ఎంత తీవ్రంగా విద్యాలయాల్లోకి చొరబడుతున్నదో అందునా విశ్వవిద్యాలయాల్లోకి ఎంత వేగంగా వస్తున్నదో ఈ ఘటన తెలియచేస్తోంది. బిజెపి బలంగా వున్నచోటే దాని భావజాల ప్రమాదం ఎక్కువగా వుంటుందనుకునే వారికి ఈ పరిణామం ఒక హెచ్చరిక. అనంతపురం లోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యా లయంలో గత రెండు నెలల్లో కొందరు ఉద్యోగులు చనిపోయారు. ఈ మరణాలతో వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఆవేదన చెందారట! ఈ చావులను అడ్డుకునేందుకు బోధన, బోధనేతర సిబ్బందికి అత్యవసరంగా ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఈ నెల 24న యూనివర్శిటీ క్యాంపస్‌లో ధన్వంతరి మహా మృత్యుంజయ యాగం చేద్దాం, అందుకు బోధన ఉద్యోగులు రూ.500, బోధనేతర సిబ్బంది రూ.100 చెల్లించి తమ పేరిట పూజలు చేయించుకోవాలన్నారు. విద్యార్థి సంఘాలు, లౌకిక శక్తులు ప్రశ్నించడంతో రద్దు చేసుకున్నట్లు 23వ తేదీన రిజిస్ట్రార్ ప్రకటించారు. తాత్కాలికంగా యాగ ప్రయత్నాలు రద్దయినా ఈ ఆలోచన ఒక్క వి.సి, రిజిస్ట్రార్‌లకు తట్టినది కాదని, దేశంలో అనేక యూనివర్శిటీలలో జరుగుతున్న ఛాందసవాద భావజాల విస్తృతిలో భాగమని గుర్తించాలి. వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఇద్దరూ సైన్స్ విభాగాల్లోనే పిహెచ్‌డిలు చేశారు. వారు సైన్స్ అధ్యాపకులు కూడా. అయినా ఇలా ఎందుకు ఆలోచించారు. దీనికి మూలం దేశంలో గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న మతఛాందసవాదుల ప్రయత్నాలు, అధికారంలో వున్న వారి మనసును ఆకట్టుకోగలిగితే...ఎంతటి ఉన్నత పదవులైనా రాత్రికి రాత్రి వచ్చి తమను వరిస్తున్న తీరు ఇందుకు కారణాలు. తమ వ్యక్తిగత విశ్వాసాలకు యూనివర్శిటీని కేంద్రంగా చేసుకుంటూ వి.సి, రిజిస్ట్రార్‌లు అధికారికంగా ప్రయత్నాలు చేయడం తీవ్ర అభ్యంతరకరం. విజ్ఞాన కేంద్రాలుగా వుండాల్సిన విశ్వవిద్యాలయాలను అజ్ఞాన కేంద్రాలుగా మారుస్తారా? అని విద్యార్థి సంఘాలు, మేధావులు వి.సి ని ప్రశ్నిస్తే, యాగం నిలిపివేసే ప్రసక్తి లేదని, అవసరమైతే యాగానికి అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని వి.సి, యాగం నిర్వహించండి మీకు అండగా వుంటామని ఎబివిపి నాయకులు ప్రకటించారు. డబ్బు తనది కావచ్చేమో కాని (అది కూడా ప్రజలు చెల్లించే పన్నుల నుండి వస్తుందని ఆయన గమనించడంలేదు), యాగం నిర్వహించాలనుకుంటున్న స్థలం తనది కాదని, అది ఉన్నత పరిశోధనలకు, భావాలకు, కుల, మత, ప్రాంతీయ సంకుచిత పరిధులకు మించిన విశాల విశ్వవిద్యాలయమనే విషయాన్ని ఆయన మరచిపోయారు. బోధన, పరిశోధన, విస్తరణ అనే మూడు రూపాలుగా పని చేయడం విశ్వవిద్యాలయాల కర్తవ్యమని, ఈ కర్తవ్యాల అమలు, పర్యవేక్షణ బాధ్యతలను చూడాలిగాని, తన వ్యక్తిగత విశ్వాసాల ఆధారంగా యజ్ఞాలు, యాగాలు, బలులు, జాతరలు చేసుకోవడానికి కాదనే విషయాన్ని ఆయన గుర్తించాలి. సైన్స్ రంగంలో పరిశోధనలు చేసి ఈ స్థాయికి చేరుకున్న యూనివర్శిటీ ఉన్నత అధికారులే...మానవ మరణాలకు యాగాలు విరుగుడని భావించే స్థితికి దిగజారితే ఇక సమాజానికి దిక్కెవరు? విద్యను కాషాయీకరణ చేయాలనే బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ భావజాల ప్రభావం ఎంత తీవ్రంగా విద్యాలయాల్లోకి చొరబడుతున్నదో అందునా విశ్వవిద్యాలయాల్లోకి ఎంత వేగంగా వస్తున్నదో ఈ ఘటన తెలియచేస్తోంది. బిజెపి బలంగా వున్నచోటే దాని భావజాల ప్రమాదం ఎక్కువగా వుంటుందనుకునే వారికి ఈ పరిణామం ఒక హెచ్చరిక.



శాస్త్రీయ విద్య అందరి హక్కు

మన విద్యావ్యవస్థ ఎలా ఉండాలనేది జాతీయోద్యమంలో ప్రధాన చర్చనీయాంశం. ప్రాచీన కాలంలో విలువిద్య, గురుకుల ఆశ్రమ విద్య కేవలం కొద్దిమంది మాత్రమే పొందే అవకాశం వుండేది. కొద్దిమంది తమ ప్రయోజనాల కోసం బహుజనులను కులాలుగా విడగొట్టి, వ్యక్తిగత జ్ఞానానికి, సమాజ పురోగతికి అనేక శతాబ్దాలుగా ఆటంకంగా నిలిచారు. ఈ పరిస్థితులు కొనసాగాలన్న ఉద్దేశంతోనే బ్రిటిష్ పాలనాకాలంలో తమ పలుకుబడిని వినియోగించి చాలకాలంగా అసంఖ్యాకులను విద్యకు దూరం చేశారు. అయితే వ్యాపారంలో వచ్చే లాభం ముందు అన్ని ఆచారాలు, మూఢనమ్మకాలు పక్కకు పోయినట్లుగానే వీలైనంతమందికి ఎంతో కొంత చదువు నేర్పి తమ వ్యాపారాన్ని, పరిపాలనను విస్తరించాలనుకున్న బ్రిటీష్ పాలకులు క్రిస్టియన్ స్కూళ్లు, కాలేజీలు ప్రారంభించారు. పురాణ సాంప్రదాయవాదులు ఎంత గగ్గోలు పెట్టినా, శాపనార్థాలు పెట్టినా విద్య కింది వర్గాలకు కొంతమేరకైనా చేరింది. విద్యాభివృద్ధి లేకుండా సమాజ పురోగతి లేదని జాతీయోద్యమ నాయకులు గుర్తించారు. ఈ నేపథ్యం నుండే అందరికి విద్య, విజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం అందించాలని రాజ్యాంగంలో ప్రత్యేకంగా పెర్కొనడం జరిగింది. ఆదేశిక సూత్రాల్లో ప్రాథమిక ఉచిత విద్య గురించి, ముఖ్యంగా ఆర్టికల్ 51ఎ హెచ్ లో శాస్త్రీయ విజ్ఞానాన్ని గురించి చాలా స్పష్టంగా చెప్పారు. 1960-70 వరకు అనేక పరిమితులు వున్నప్పటికీ పాఠ్యపుస్తకాల్లో కొద్దిమేరకైనా శాస్త్రీయ సిలబస్‌లు వుండేవి. ప్రపంచవ్యాప్తంగా వున్న పురోగామి భావజాలం, దేశ స్వావలంబనకు శాస్త్రీయ పరిశోధనలు, పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్, రవాణా, తంతి తపాలా లాంటి అనేక విజ్ఞాన కార్యకాలపాలు ప్రజలను ఉత్తేజితం చేశాయి. వీటన్నింటివల్ల తరాలుగా విశ్వసించిన అశాస్త్రీయ భావాలు ప్రజల నుండి కొద్దివేరకైనా వెనుకపట్టు పట్టాయి. విజ్ఞానం కొద్దిమంది బుర్రల్లోనే వుండాలని, తమ పెత్తందారీ భూస్వామ్య భావజాలం ఎల్లకాలం కొనసాగాలని భావించే పరాన్నబుక్కు సాంప్రదాయవాదులు ఏదో రూపంలో తమ అజ్ఞాన భావాలను ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తూనే వచ్చారు. భారత ప్రజలు రచించుకున్న రాజ్యాంగం వీరికి ఆటంకంగా నిలిచింది. అందుకే వారు ప్రతినిత్యం ఏదోరూపంలో రాజ్యాంగాన్ని విమర్శిస్తూనో, ధిక్కరిస్తూనో వచ్చారు. ఇలాంటివారికి ఆర్‌ఎస్‌ఎస్ కేంద్రంగా పనిచేసింది. తాము అధికారంలోకి వస్తే 'పాశ్చాత్య ప్రభావాల నుండి పాఠ్యపుస్తకాలను ప్రక్షాళన చేయడం, విద్యను కషాయీకరణ చేయడం' లక్ష్యంగా పెట్టుకున్నారు. తాము సృష్టించుకున్న బిజెపి గతంలో అధికారంలోకి వచ్చిన సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ వీరవిధేయుడైన మురళీ మనోహర్ జోషిని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా నియమించి ఇందుకు తెరలేపింది. 2014 తరువాత విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసేందుకు వేగంగా ప్రయత్నిస్తున్నది. 2005 నాటి నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎడ్యుకేషన్‌ను పూర్తిగా ఉల్లంఘించి హిందూ జాతీయవాదాన్ని రెచ్చగొట్టేందుకు చరిత్ర పాఠ్యాంశాలతో పాటు మొత్తం విద్యా వ్యవస్థనే మార్చేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు దేశాన్ని ప్రపంచంలోనే సూపర్ పవర్‌గా మారుస్తామనే మాటల గారడీ చేస్తూ 21వ శతాబ్దపు సైన్స్ ఫలాలను సంపూర్ణంగా అనుభవిస్తూ, 18వ శతాబ్దం నాటికి దేశాన్ని తీసుకు వెళ్లాలని బిజెపి పాలకుల ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తున్నది.

ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా

మతమూఢత్వం ఎల్లపుడూ శాస్త్రవిజ్ఞానానికి విరోధమే. మతమౌఢ్యం విశ్వాసం ఆధారంగా అజ్ఞానాన్ని ఆశ్రయించి అందులోనే జీవించాలనుకుంటే...శాస్త్ర విజ్ఞానం పరిశోధనల ఆధారంగా తాను పురోగమించడమే గాక, అజ్ఞానులను కూడా శాస్త్రీయ మార్గంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుంది. నేడు కేంద్రంలో అధికారంలో వున్న ప్రధాని పురణాల్లోనే ప్లాస్టిక్ సర్జరీ వుందని, అందుకు వినాయకుడు సాక్ష్యం అన్నారు. మరొక చోట టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రయోగాలకు కౌరవుల పుట్టుకను ఉదహరించారు. హోంమంత్రి రాజనాథ్ సింగ్ 'ప్రఖ్యాత శాస్త్రవేత్త వెర్నర్ హైసెన్‌బర్గ్ అనిశ్చితి సిద్ధాంతం వేదాలపై ఆధారపడింది' అని ప్రకటించారు. విమానాన్ని కనిపెట్టింది జాన్ రైట్ సోదరులు కాదు, మన పురణాల్లోనే పుష్పక విమానం వుందని మరో కేంద్రమంత్రి సెలవిచ్చారు. ఇలా ఒకరిద్దరు కాదని, మాజీ ఉపరాష్ట్రపతి మొదలు అనేకమంది బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు అశాస్త్రీయ నిర్ధారణలు చేసి ఇవే నిజమంటున్నారు. ఇది కాదు అన్నవారిని దేశద్రోహులు అంటున్నారు. వీరి ఆలోచనలకు ఊడిగం చేసినవారికి ఉన్నత పదవులు, రిటైర్‌మెంట్ తర్వాత రాజ్యాంగ పదవులు కట్టబెడుతున్నారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో చిలకజోస్యం, జ్యోతిష్యం, మంత్రపూజలను పి.జి కోర్సులుగా ప్రవేశపెట్టారు. బెనారస్ యూనివర్శిటీలో భూత వైద్య సర్టిఫికెట్లు ఇస్తున్నారు. యోగా గురు, ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీ రవిశంకర్‌తో ఐఐటి ఖరగ్‌పూర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్కృతాన్ని శాస్త్రీయ భాష అని, గో విజ్ఞాన (కౌ సైన్స్) పరిశోధనలు చేయాలని కేంద్ర పాలకులు చెబుతున్నారు.మృత్యుంజయ యాగం చేయాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారులు ప్రయత్నించడం మొదలూ కాదు, ఆఖరూ కాదు. గతంలో మన ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయంలో ఆచార్య దోణప్ప వైస్ ఛాన్సలర్‌గా వున్న కాలంలో జ్యోతిష్యాన్ని డిగ్రీ, డిప్లమో కోర్సులుగా ప్రవేశపెట్టారు. దీనిపై పెద్ద వివాదం జరిగి చివరకు ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి హయాంలో జ్యోతిష్యం నిరూపితమైన శాస్త్రం కాదని తొలగించారు. అప్పుడు కూడా మతతత్వవాదులు అల్లరి చేశారు. ట్రినిటి కాలేజికి చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ సెక్యులరిజం ఇన్ సొసైటీ అండ్ కల్చర్', భారత దేశానికి చెందిన 'సెంటర్ ఫర్ ఎంక్వైరీ' కలిసి దీనిపై పరిశోధన చేశాయి. 130 సంస్థలకు చెందిన 1100 మంది సైంటిస్టుల మీద చేసిన సర్వేని ప్రకటించాయి. ఇందులో 24 శాతం మంది దైవాంశ సంభూతులు వున్నారని, వారు అద్భుతాలు సృష్టిస్తారని, 49 శాతం మంది ప్రార్థనల వల్ల ప్రయోజనం వుంటుందని, 16 శాతం మంది విశ్వాస స్వస్థతపై నమ్మకం వుందని, 14 శాతం మంది వాస్తుపై, మరో 14 శాతం మంది జ్యోతిష్యంపై నమ్మకం వుందన్నారని నివేదిక తెలిపింది. ఇలాంటి సర్వే నివేదికలు చూసేనేమో 'దేశంలో 90 శాతం మంది మూరు?లు వున్నారని' జస్టిస్ మార్కండేయ కట్జూ ఆవేదన చెందారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది మరణాలకు కారణాలను పక్కదారి పట్టించి పాలకుల ఆశీర్వాదాలు పొందేందుకు అధికారులు మృత్యుంజయ యాగ జపం చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయరు. ఏడు నెలలుగా వేతనాలు లేవు. సిబ్బందిపై పని భారం, వేధింపులు పెరిగాయి. అప్పుల ఒత్తిళ్లు, ఆరోగ్యాన్ని కొనలేని పేదరికం వారి చావులకు అసలు కారణాలు కాగా వాటిని పరిష్కరించకుండా యాగాల గురించి మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటి? కార్మికుల సమస్యల గురించి ఏనాడూ మాట్లాడని బిజెపి, ఎబివిపి లాంటి సంస్థలు... 'యూనివర్శిటీలో యాగం వద్దు' అనే కనీస రాజ్యాంగ స్ఫూర్తిని సహించలేకున్నాయి. సరస్వతీ పూజలు, విగ్రహాల ఏర్పాటు, జన్మాష్టములు, తల్లిదండ్రులకు పాదాభివందనం లాంటి అనేక ముసుగులతో విద్యాలయాల్లోకి ఆర్‌ఎస్‌ఎస్ చొరబడి చిన్న వయసులోనే విషబీజాలు నాటేందుకు ప్రయత్నిస్తున్నది. విశ్వవిద్యాలయాలను తమ కంబద హస్తాల్లోకి తీసుకోవాలని యుజిసి లాంటి సంస్థల్లో తమ మనుషులను నియమించి వారి ద్వారా ఈ రకమైన యజ్ఞయాగాలు, క్రతువులు చేయిస్తున్నది. రాష్ట్ర పాలకులు ఈ ప్రమాదకరమైన పోకడలను మొగ్గలోనే అడ్డుకోకపోతే ప్రజల ఐక్యతకు, రాజ్యాంగ స్ఫూర్తికి తీరని ద్రోహం చేసినవారవుతారు.

## ఎర్ర పుస్తకం

ఎర్ర పుస్తకం ఎర్ర పుస్తకం
బతుకునే తెలుపు పుస్తకం
నడకనే మార్చు పుస్తకం
నడతనే నేర్పు పుస్తకం /

జరిగే అన్యాయాన్ని
సూటిగా చెప్పు పుస్తకం
మదిలో ఆరాటాన్ని
మంచిగా మార్చు పుస్తకం
చెవిలో జోరీగల్ని
దూరానికి తరుము పుస్తకం

నిజాన్నే నిజమని
ధైర్యంగా తెలుపు పుస్తకం
అన్యాయాన్ని ఎదిరించమని
కర్తవ్యం చెప్పు పుస్తకం
జీవితాకే అర్థాన్ని
ఇచ్చులే ఎర్ర పుస్తకం

కష్టాల కడలినే
దాటించును ఈ పుస్తకం
కష్టానికి కారణమెవరో
చెప్పునే ఈ పుస్తకం
ఎదురొడ్డి నిలవమని
అండగా నిలుచు పుస్తకం

కనబడే దారుణాలకు
కారణం తెలుపు పుస్తకం
జీవితాన్ని అభ్యుదయంగా
మార్చునే ఈ పుస్తకం
కన్నెర్రగ చేయమనే
ధైర్యమే కద ఈ పుస్తకం



- జంధ్యాల రఘుబాబు

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి: బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థి నగనూరు రాఘవేంద్ర కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అనంతపురం పార్లమెంటు ఉరవకొండ లో ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, అనంతపురం బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంత కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం అనంతరం ఉరవకొండ లోని శ్రీ సాయి ట్యుటోరియల్స్ కోచింగ్ సెంటర్ లో జరిగిన సరస్వతి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా గుడిసె దేవానంద్, సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొని కోచింగ్ సెంటర్ లోని విద్యార్థులకు విద్య గొప్పతనం గురించి వివరించి భవిష్యత్తు లో మీరు ఇంకా ఎన్నో ఉన్నత చదువులు చదివి దేశానికి, సమాజానికి మీ వంతు మంచి చేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఎమ్మెల్యే జక్కంపూడి రాజాని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పోసి కుమార్



రాజమహేంద్రవరం, రూరల్ ప్రజా పాలన ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాజమండ్రి రూరల్ మండలం ధవలేశ్వరం గ్రామానికి చెందిన ముత్యాల పోసి కుమార్ సారథ్యంలోని దివ్యాంగుల బృందం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు , రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు దివ్యాంగులు ఐక్యంగా ఉండి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కండెల్లి రజని కుమార్ , కెవిఆర్ సాగర్ , పుష్కర్ , భాష , పలివెల సత్య వేణి , దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంట్రన్స్ టెస్ట్ ఫీజు రూ. 100 భారం

హైదరాబాద్, ఫిబ్రవరి 25, :తెలంగాణలో ఉద్యోగాలు, ప్రవేశ పరీక్షల కోసం నోటిఫికేషన్లు రిలీజ్ అవుతూనే ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు.. దరఖాస్తులు కూడా చేసుకుంటున్నారు. అయితే.. ఇక్కడే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న అన్ని ప్రవేశ పరీక్షల ఫీజులు ఈ సారి అమాంతం పెరిగాయి. గతేడాదితో పోలిచే ప్రతి పరీక్షకు రూ.100 పెంచారు. ఎంసెట్‌కు గతేడాది ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగ విద్యార్థులకు రూ.400 ఉంటే.. ఈసారి రూ.500కు, ఇతరులకు రూ.800 నుంచి రూ.900కు పెంచారు. పీజీఈసెట్ రుసుము ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగ విద్యార్థులకు రూ.500 నుంచి రూ.600కు, ఇతరులకు రూ.1000 నుంచి రూ.1100కు చేరాయి. ఎడ్‌సెట్, ఐసెట్, లాసెట్, పీఈసెట్, ఈసెట్‌లకూ పెంచనున్నారు. ఈ ఆరు పరీక్షలకు పెంచిన ఫీజులతో విద్యార్థులపై రూ.4.50 కోట్ల భారం పడే అవకాశముంది.మరోవైపు.. తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదలయ్యింది. ఫిబ్రవరి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 3 నుంచి ఆన్‌లైన్ అప్లికేషన్స్ స్వీకరణ ఉంటుంది. ఆన్‌లైన్ అప్లికేషన్ స్వీకరణకి చివరి తేదీ ఏప్రిల్ 10గా నిర్ణయించారు. ఏప్రిల్ 12 నుండి 14వ తేదీవరకు ఎడిట్ చేసుకునే అవకాశం ఉంది. 250 రూపాయల లేట్ ఫీజుతో ఏప్రిల్ 15 వరకు అప్లై చేసుకోవచ్చుమే 7,8, 9 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. మే 10, 11న అగ్రికల్చర్ అండ్ మెడికల్ పరీక్ష జరగనుందిఫిబ్రవరి నెల 28 న పీజీఈసెట్?నోటిఫికేషన్?విడుదల కానుంది. మార్చి 3 నుంచి ఏప్రిల్?30 వరకు పీజీఈసెట్?కు అప్లికేషన్స్ స్వీకరించనున్నారు. లేటు ఫీజుతో మే 24 వరకు పీజీఈసెట్? దరఖాస్తుల స్వీకరిస్తారు.

## ప్రీతీ సూసైడ్ కేసు....పొలిటికల్ కలర్...

వరంగల్, ఫిబ్రవరి 25, :రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరంగల్ మెడికో ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసులో రాజకీయ పార్టీలు ఎంట్రీ ఇచ్చాయి. పరామర్శల పేరుతో రంగంలో దిగిన నాయకులు.. ఒక్కక్కరు ఒక్కో కోణం ఆవిష్కరిస్తున్నారు. లవ్ జీహాద్ కలర్ కూడా అంటించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదంటూ బీజేపీ నేతలకు బీఆర్ఎస్ మంత్రి ఎర్రబెల్లి కౌంటర్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇదే వ్యవహారంలో విద్యార్థులు రెండు వర్గాలు విడిపోవడం ఆసక్తిగా మారింది. హైదరాబాద్ నిమ్స్‌లో మెడికో స్టూడెంట్ ప్రీతికి చికిత్స కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని డాక్టర్లు చెప్పడం కుటుంబసభ్యులకి ఊరటనిస్తోంది.ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసులో అన్నీ సాక్ష్యాలను సేకరించామన్న వరంగల్ సీపీ రంగనాథ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ సైఫ్‌ను అరెస్టు చేశామన్నారు. ఉద్దేశపూర్వకంగానే ప్రీతిని సైఫ్ వేధించాడన్నారు సీపీ. దీనికి సంబంధించిన వాట్సప్ డేటాను రీట్రీవ్ చేశారు.

# అటవీ సంరక్షణ నియమాలు- 2020ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి: పి. టాన్యా న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలు – 2020 వల్ల పర్యావరణ విధ్వంసంతో పాటు ఆదివాసీల జీవన మునుగడ ప్రమాదంలో పడుతుంది కాబట్టి ఈ నియమాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని పి. టాన్యా డిమాండ్ చేశారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో శనివారం సి.పి. ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "అటవీ సంరక్షణ నియమాలు – 2022" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నగర కార్యదర్శి ఎం. రామకృష్ణ అధ్యక్షత జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన కేంద్ర కమిటీ సభ్యురాలు పి. టాన్యా మాట్లాడుతూ ఒకనాడు బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలు వలస వాదులు దేశం విడిచి వెళ్లి 75 సంవత్సరాలు అయినా స్వదేశీ పాలకులకు వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాడవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. 1/70 చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం– 2006 మరియు పంచాయితీ నియమాల విస్తరణ చట్టం (పిసా) నియమాలకు భిన్నంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు చేయడానికి రాజ్యాంగం అనుమతించక పోయిన మోడీ ప్రభుత్వం ఈ దేశ ఖనిజ వనరులను బహుళ జాతి సంస్థలకు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు అటవీ సంరక్షణ నియమాలు – 2022 ముందుకు తీసుకు వచ్చిందని విమర్శించారు. ఈ నియమాల అమల్లోకి వస్తే ఎనిమిది కోట్ల మంది ఆదివాసీలు నిర్వాసితులై సర్వం కోల్పోతారని అన్నారు. భారతదేశంలో ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. ప్రతి ఆదివాసీ కుటుంబానికి 10 ఎకరాల భూమి ఇస్తానని చట్టం చేసిన పాలకులు వాటిని అమలు చేయడంలో విఫలమైనారు. చట్టాలు చేయడం తప్ప అమలు చేయడంలో చిత్తశుద్ధి కొరవడిందని ఎద్దేవ చేశారు. మోడీ 8 సంవత్సరాల కాలంలో ప్రజల అభివృద్ధి సూచి తిరోగమన వైపు ప్రయాణిస్తుంటే అదానీ, అంబానీ ఆస్తులు వందల శాతం పెరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ భూములను కార్పొరేట్ల దారాదత్తం చేస్తుంది అన్నారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మేకల ప్రసాద్, ప్రకాష్ మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే ఆదివాసీ చట్టాలు, హక్కులు సాధించుకున్నారని. ఆ స్ఫూర్తితోనే అటవీ సంరక్షణ నియమాలు 2022 వ్యతిరేకిస్తూ ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సదస్సులో పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు యు. గనిరాజు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్. బీమశంకర్, కె. బాలురెడ్డి, దూలన్న మాట్లాడారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ఆదివాసీలపై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నగర అధ్యక్షుడు ఆర్. రవీంద్ర, కనకరావు, యెసమ్మ, కిరణ్ కుమార్, రజియా, కృష్ణ, రాజశేఖర్, నాగరాజ్ పాల్గొన్నారు

## గొప్పగా ఎదిగే లక్ష్యాలను విద్యార్థి దశలో ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరు: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): గొప్పగా ఎదిగే లక్ష్యాలను విద్యార్థి దశలో ఉన్నప్పుడే పెట్టుకుంటే యువత గా ఎదిగాక అన్ని రంగాల్లో రాణించడానికి వీలు కలుగు తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. " ఏ డే విత్ కలెక్టర్ " కార్యక్రమం పల్నాడు కలెక్టరేట్ ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శనివారం సాయంత్రం జరిగింది. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పాల్గొని విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పెట్టుకున్న లక్ష్యాలకు చేరుకోవాలంటే అందుకు తగిన విధంగా అన్ని విషయాలపై పట్టు సాధించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు చదువుకోవాల్సిన ఉన్నత చదువులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి.పి.టి) ద్వారా చూపించారు. మెదడుకు పదును పెట్టేలా,సృజనాత్మక పెంపొందించేలా విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు అడిగి చక్కని జవాబులు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు సమాజం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం తో పాటు, విద్య లో నైపుణ్యం సాధించాలన్నారు. తల్లి, దండ్రులను గౌరవిస్తూ ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో ఉన్న అభిరుచులు, ఇష్టాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ తెలుగు, ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని సూచించారు. మంచి అలవాట్లు నేర్చుకోవడం తో పాటు మహనీయుల జీవిత చరిత్ర, ప్రముఖుల జీవన విధానం నిరంతరం తెలుసు కుంటూనే, సామాజిక అంశాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని, లక్ష్యాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు గొప్పగా ఎదిగి, అన్ని రంగాలలో మంచి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. ప్రస్తుతం మీరు చదువుతున్న పాఠశాల కు, పుట్టిన ఊరికి గొప్ప పేరు కీర్తి, ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్య క్రమంలో చిలకలూరి పేట నియోజక వర్గం లోని యడ్లపాడు,నాదెండ్ల, చిలుకలురిపేట మండలాల పరిధిలోఉన్న ప్రభుత్వ గురుకుల, ఉన్నత పాఠశాలు, వసతి గృహలు, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 65 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసి, కలెక్టర్ పిల్లలలో సంతోషం నింపేలా కలిసి పోయి సంతోషంగా గడిపారు.

## అను హాస్పిటల్లో అరుదైన గుండె చికిత్స




విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి :: గుండెకు సంబంధించిన అరుదైన చికిత్సను అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన ఈ చికిత్స గురించి తెలియజేసేందుకు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ "నర్సీపట్నానికి చెందిన పెట్ల అప్పలనాయుడు (65) బృహద్ధమని కవాటం (వాల్వ్) పూడుకుపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదకరస్థితిలో వున్న పేషేంటుకు అను వైద్యులు వాల్వ్ మార్పిడి ఆపరేషన్ నిర్వహించి, ప్రాణాపాయం నుంచి రక్షించారు. వాల్వ్ సమస్యతో వున్న రోగులకు గతంలో ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా వాల్వ్ మార్పిడి జరుగుతూ ఉండేది. కానీ, శస్త్రచికిత్స లేకుండానే, పూడుకుపోయిన వాల్వ్ స్థానంలో తొడ ధమని ద్వారా కొత్త వాల్వ్ ను అమర్చడం ద్వారా ఆ సమస్యను పరిష్కరించవచ్చు. అత్యాధునిక క్యాథలాబ్ లో ఏ విధమైన కోత లేకుండా ఈ చికిత్సను పూర్తి చేసి, రోగిని రెండు మూడు రోజుల్లోనే హాస్పిటల్ నుండి ఇంటికి పంపించవచ్చు. ఈ చికిత్సను ట్రాన్సకాథెటర్ వాల్వ్ ఇంప్లాంటేషన్ గా పరిగణిస్తారు" అని తెలిపారు. ఈ అరుదైన చికిత్సను విజయవంతంగా నిర్వహించి, అను గ్రూప్ ప్రతిష్టను ఇనుమడింపజేసిన కార్డియాలజిస్టులు డా. నాగేశ్వరావు, డా. పాల్ కిరణ్, డా. శివదయాల్, డా. సంతోష్ కుమార్ ల బృందాన్ని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ అభినందించారు. ఈ సమావేశంలో అను ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, రేడియాలజీ విభాగాధినేత డాక్టర్ శ్రీలలిత మాట్లాడుతూ.. కార్డియాలజీ, న్యూరో విభాగాలకు సంబంధించి అత్యున్నత స్థాయి చికిత్సలు తమ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్నాయని అన్నారు. విశిష్ట అనుభవం కలిగిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. చికిత్స అనంతరం కోలుకున్న రోగి అప్పలనాయుడు, ఆయన కుటుంబసభ్యులు అను కార్డియాలజీ బృందానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్చి నెలాఖరు నాటికిగృహ నిర్మాణాలు పూర్తి చేయాలి: అధికారులకు జిల్లా కలెక్టర్ కె శ్రీనివాసులు ఆదేశం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 25: జగనన్న కాలనీ లే ఔట్స్ లో మార్చి నెలాఖరు నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్యాడ్ సన్ పేట జగనన్న లే ఔట్ ను ఇన్ ఛార్జ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రారంభించని గృహాలను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల లబ్ధిదారులకు బ్యాంక్ రుణాలను మంజూరు చేయడానికి డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలని ఆయన చెప్పారు.

## ఒకరికి లాభం కోసం వందల మందిని ఇబ్బంది పెడుతున్న అధికారులు





బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 25: నలుగురికి మంచి చేయడంలో ఒకరు ఇబ్బంది పడిన మంచె అనేది సామెత కానీ బాపట్లలో మాత్రం ఒకరికి లాభం చేకూర్చడం కోసం వందల మందిని ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ అధికారులు.బాపట్ల పాత బస్టాండ్ లో డ్రైనేజీ నిర్మాణం కొరకు కాలువలు తవ్వి దరిదాపు నెల రోజులు కావస్తున్న అధికారులు నిమ్మకు నీరెట్టినట్టుగా ఉన్నారు.దీనివలన కాలువలో మురుగు నీరు నిలబడి చుట్టుపక్కల తీవ్రదుర్గంధం వెదజల్లుతోంది.అంతేకాకుండా కొత్తగా మంచినీటి సరఫరా కోసం వేసిన పైప్ లైన్ కూడా అక్కడే ఆగి ఉంది పైప్ లైన్ లోకి మురుగునీరువెళుతోంది.నాలుగు రోజుల క్రితం రోడ్డు ని పగలగొట్టిచ్చిన అధికారులు డ్రైనేజీ నిర్మాణం కొరకు మాత్రం జాప్యం చేస్తున్నారు. పాత బస్టాండ్ లో ఉన్న ఒక భవనానికి సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ నూతన డ్రైనేజీ కు అడ్డంగా వస్తుండటంతో వారికి నష్టం కలగకుండా ఎలా చేయాలి అన్న తర్జనభజనలో డ్రైనేజీ నిర్మాణం చేయకుండా మున్సిపల్ అధికారులు ఆపారని వాదనలు వినిపిస్తున్నాయి.నలుగురికి ఇబ్బంది కలిగి లక్షల్లో వ్యాపారాలు నష్టపోతున్న ఒకరి కోసం అధికారులు ఆలోచిస్తున్నారు అంటే వారి వద్ద నుండి ముడుపులు ముట్టి ఉంటాయి అని బాదిత వ్యాపారస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే అధికారులకు డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్న వారికి ముడుపులు ఇచ్చిన షాపుల ముందు త్వరగా పనులు పూర్తి చేస్తున్నారు ఇవ్వని వారి వద్ద కాలం వెళ్లబుచ్చుతున్నారు అనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, వ్యాపారాలకు నష్టం వాటిల్లకుండా పనులు చేయవలసిన అధికారులు స్వలాభాల కోసం ఇలా జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం అని బాధితులు అంటున్నారు.

## 118వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 25: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం,వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 118వ రోజు బాపట్లకి చెందిన యార్లగడ్డ కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు భార్గవ్ రామ్ సహకారంతో 4వ రోజు దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్న పిల్లలు దైవంతో సమానం.. వారికి రక్షణ కల్పించడం మన కర్తవ్యం



పల్నాడు జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: చిన్నపిల్లలు దైవంతో సమానమని వారి రక్షణ కల్పించడం మన కర్తవ్యం అని దిశ పోలీస్ స్టేషన్ సిఐ సుభాషిని అన్నారు. శనివారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు దిశ పోలీస్ మరియు జిల్లా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం వారు సంయుక్తంగా దిశ పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిణి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలోని బాలబాలికలకు చిన్నపిల్లలపై జరిగే నేరాలు,వాటికి అమలయ్యే శిక్షల గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో చట్టవ్యతిరేక కార్యకలాపాలైన చిన్నపిల్లల అశ్లీల దృశ్యాల చిత్రీకరించడం లేదా వీక్షణ,బాల్య వివాహాలు,మానవ అక్రమ రవాణా,చిన్నపిల్లలపై లైంగిక నేరాలు,బాల కార్మిక వ్యవస్థ మొదలగు వివిధ అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులను ముప్పాళ్లమండలంలోని ముప్పాళ్ల ఉన్నత పాఠశాల,గొట్టిపాడు గ్రామంలోని KGBV బాలికల పాఠశాల మరియు మాదల గ్రామంలోని %దీజ% సంక్షేమ పాఠశాలల్లో ఏర్పాటు చేసినారు. ఈ అవగాహన సదస్సుల్లో ముఖ్యంగా లిచిన్నపిల్లల అశ్లీల దృశ్యాల చిత్రీకరించడం లేదా వీక్షణ అనే అంశాన్నిలి వక్తలు నొక్కి ఒక్కాణిస్తూ,సాంకేతికత ఎక్కువగా ఉపయోగిస్తున్న నేటి రోజుల్లో ఇటువంటి చర్యలకు పాల్పడటం సర్వసాధారణం అయిపోయింది. కానీ ఇటువంటి చర్యలకు పాల్పడితే జీవితకాలం శిక్షలు అనుభవించవలసి వస్తుందనే అక్షర సత్యాన్ని మరచిపోతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చిన్నపిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడటం,చిన్న పిల్లలచేత వెట్టి చాకిరి చేయించడం,బాల్య వివాహాలు చేయడం,చిన్న పిల్లల్ని అక్రమ రవాణా చేయడం వంటివి చట్టరీత్యా నేరాలు వాటికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కొంటారు. చిన్నపిల్లలను భగవంతుని స్వరూపంగా భావిస్తూ,వారి భద్రతకు వ్యక్తిగత జీవితానికి పూర్తి స్వేచ్ఛను కల్పించాలని ఈ సందర్భంగాపోలీస్ అధికారులు తెలిపారు. చిన్న పిల్లలు కూడా తమ చుట్టుపక్కల పరిసరాలను గమనించుకోగలిగే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,ప్రమాదాన్ని పసిగట్టి తమ ఉధ్యాయులకు గాని,పెద్ద వారికి గాని తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా సీఐ సుభాషిణి ,దిశా ఎస్సై సుబ్బారావు విభాగం ఎస్సై అల్లూరి రెడ్డి ,సిబ్బంది ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,బాలబాలికల పాల్గొన్నారు.

## ప్రేమ తత్వాన్ని బోధించిన మెహర్ బాబా: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆధ్యాత్మికత మనిషిని పరమోన్నతమైన మార్గానికి తీసుకువెళ్ళే ఆలంబన అని దిశానిర్దేశనం చేసిన మహనీయులు మెహర్ బాబా అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. ముత్యాలంపాడులో శనివారం జరిగిన అవతార్ మెహర్ బాబా 129వ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని, తోటివారిని సంతోష పెట్టడంలోనే నిజమైన ఆనందం ఉన్నదని చెప్పిన మానవతావాది మెహర్ బాబా అని పేర్కొన్నారు. మనిషిలోనే భగవంతుడు ఉన్నాడని.. ప్రతి ఒక్కరు తమలోని పరమాత్మను తెలుసుకోవాలని బోధించిన ఆధ్యాత్మికవేత్త కొనియాడారు. కుష్టువ్యాధిగ్రస్తులకు, పేదవారికి, మానసిక వ్యాధులతో బాధ పడుతున్నవారికి ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. బాబా బోధనలు డిస్కోర్సెస్ మరియు గాడ్ స్పీక్స్ అనే పుస్తకాలలో పొందుపరచబడ్డాయని తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు పెనుమత్స శిరీష సత్యం, శర్వాణీ మూర్తి, మెహర్ బాబా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌కు నిప్పుపెట్టిన వారిని శిక్షించాలి: మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

కారంపూడి... ఫిబ్రవరి25...ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లోని



మిరియాల గ్రామంలో నిన్న మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ర్యాలీగా తీసుకువచ్చిన టీడీపీ కార్యకర్త బత్తుల ఆవులయ్యా కు చెందిన ట్రాక్టర్ ను నిన్న రాత్రి వైసీపీ నాయకులు పెట్రోల్ పోసి తగలబెట్టారు అని ఆగ్రహం వ్యక్తం చేసిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విషయం తెలుసుకున్న మండల టీడీపీ నాయకులు జూలకంటి బ్రహ్మా రెడ్డి ఆదేశాల మేరకు మిరియాల గ్రామానికి వెళ్లి ట్రాక్టర్ ను పరిశీలించి బత్తుల ఆవులయ్యకు ధైర్యం చెప్పి పార్టీ అండగా వుంటుంది అని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఇది అప్రజాస్వామిక చర్య గా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అని బీసీ లు లక్ష్యంగా మాచర్ల నియోజకవర్గం లో వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు అని విమర్శించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలి అని హెచ్చరించారు. ఈ ఘటనకు కారకులైన వారిని శిక్షించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి లో కల్చరల్ ఫెస్ట్ ఫేర్వెల్ అండ్ ఫ్రెష ర్స్ సంబరాలు



కంచికచర్ల ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని పరిటాల సమీపం లో అమ్రిత సాయి ఇంజ నీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫేర్ వెల్ మరియు ఫ్రెషర్స్ డే నిర్వహించినట్లు కళాశాల సెక్రట రీ %ఊ% కరస్పాండెంట్ శ్రీ కె . రామ్మోహన రావు తెలియ చేసారు. శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్ వెల్ కార్యక్రమాలను కళాశాల సెక్రటరీ %ఊ% కర స్పాండెంట్ కె. రామ్మోహన రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ యం. సిద్ధా ర్థ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల లో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని , తద్వారా వారిలో లీడర్ షిప్ మ రియు మేనేజింగ్ స్కిల్స్ తో పాటు ఆత్మ విశ్వాసం వంటి అంశాలు పెంపొందించు కోవచ్చునని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ నృత్యాలను, నా టికలను, పలు చలన చిత్రాల గీతాలను , పాటలను ఆలపించి ప్రదర్శించారు. ముఖ్యంగా రీమిక్స్ సాంగ్స్ కు విద్యార్థులు ఉత్సాహం తో కేరింతల తో స్టెప్స్ వే శారు. అనంతరం కళాశాల యాజమాన్యం బి.టెక్ మరియు పాలిటెక్నిక్ క్లాస్ టాపర్స్ కు మరియు సెక్ష న్ టాపర్స్ కు ప్రశంసాపత్రాలు మరియు మొమెం టోస్ అందచేశారు. అంతే కాకుండా కళాశాల లో టీ చింగ్ మరియు నాన్ టీచింగ్ విభాగాలలో విశిష్ట ప్రతి భ చూపిన అధ్యాపకులకు మొమెంటోస్, ప్రశంసాప త్రాలతో పాటు నగదుబహుమతు లను అంద చేసా రు.

## దేవాలయ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం: మంత్రి కొట్టు సత్యనారాయణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం దేవరంపాడు లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర దేవస్థానంకి సంబంధించి మండప నిర్మాణానికి గత సంవత్సరం మంజూరైన 99 లక్షలు సీజే ఎఫ్ ఎస్ నిధులకు అదనంగా అవసరమైన మరిన్ని నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటివారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి సంవత్సరం నిర్వహించే ఫాల్గుణ మాస ఉత్సవాలలో భాగంగా శ్రీ నేతి వెంకటేశ్వర స్వామివారికి శేష వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి మెట్ల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి అందరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు, మండల రెవెన్యూ అధికారి నళిని , దేవాలయ ఈవో శ్రీనివాసరెడ్డి వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు, తమ అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: మాల మహానాడు డిమాండ్



పల్నాడు జిల్లా నరసరావుపేట. ఫిబ్రవరి 25 ( ప్రజా పాలన ప్రతినిధి): దళితుడైన గొల్ల ప్రసాద్ యొక్క భూమిని కబ్జా చేసి తుపాకీతో చంపుతామని బెదిరించి కులం పేరుతో దూషించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు బినామిలు బిజెపి రాష్ట్ర మీడియా కన్వీనర్ లక్ష్మీపతి రాజు వల్లభనేని సుధాకర్ చౌదరి బద్రిరెడ్డి వెంకటరెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో చిలకలూరిపేట రోడ్ లోని మాల మహానాడు కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ... మంగళగిరి మండలం పెదకాకాని గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత సామాజిక వర్గానికి చెందిన గొల్ల ప్రసాద్ అనే వ్యక్తి దగ్గర బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఈ సోము వీర్రాజు బినామిలైన లక్ష్మీపతి రాజు, సుధాకర్ చౌదరి గొల్ల ప్రసాద్ యొక్క ఆరు ఎకరాల భూమిని అన్ని ఆధారాలు ఉన్న కేంద్రంలో అధికారం ఉందని అహంకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు ప్రైవేటీకరణ పేరుతో దళితుల భూముల్ని ఆక్రమించుకుంటున్నారని ఈ యొక్క ఉద్దేశంతోనే గొల్ల ప్రసాద్ యొక్క భూమిని కూడా కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సోము వీర్రాజుకు హెచ్చరిక తెలియచేస్తూ దళితుల భూములను లాక్కోవాలి అంటే గతంలో లాగా దళితులు అమాయకులు కాదని ఇప్పుడు న్యాయస్థానం మీద తమకు నమ్మకం ఉందని మా భూములు ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు అని అన్నారు. ఒక సెంటు భూమిలేని సుధాకర్ చౌదరికి మీరు ఏ విధంగా ఈ యొక్క ఆరు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తారని సోము వీర్రాజు కి హెచ్చరిక తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జంగం బాజీ ముసుకు రవికుమార్ మరియు సమతా సైనిక్ నాయకులు మరియు వివిధ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఏపీలో నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి కృషి చేస్తున్నాం..: పిడుగురాళ్లలో మెగా జాబ్ మేళా




పల్నాడు జిల్లా పిడుగురాళ్ల. ఫిబ్రవరి 25 ( ప్రజా పాలన ప్రతినిధి. ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జిల్లా ఉపాధి కార్యాలయం, సీడప్, సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశముల మేరకు ఏపి లో నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని, శనివారం పిడుగురాళ్ల పట్టణం లోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా DRDA PD బాలు నాయక్ , జిల్లా ఇంచార్జి ఉపాధి అధికారి ఎస్.పద్మా హాజరయ్యారు. తొలుత నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలలో శిక్షణ అందించి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని నిర్వా హకులు తెలిపారు. దీనిలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా PD DRDA బాలు నాయక్ పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 16 కంపెనీలు హాజరు అయ్యి నిరుద్యోగుల నుంచి దరకాస్తులు స్వీకరించింది. మొత్తం 963 ఉద్యోగాలకు అవకాశం ఉండగా సమారు 364మంది హాజరయ్యారు. వీరిలో 118 మంది అర్హత సాధించగా, నియామక పత్రాలు అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారి పి. ప్రణయ్ తెలిపారు, ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు నైపుణ్యాభి వృద్ధి అధికారి రామాంజనేయులు , ప్లేసెమెంట్ అధికారి రవీంద్ర నాయక్ ,పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాలొగొన్నారు.

## దళిత నవ వధూవరులకు లోకేష్ పెళ్లికానుక

### వధూవరులకు అందజేసిన బృందమ్మ



శ్రీకాళహస్తి – ప్రజాపాలన ప్రతినిధి: యువగళం పాద యాత్రలో వున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని కాపుగున్నేరి దళిత వాడకు చెందిన పంటగాని తులసి, వెంకటేష్ ల కుమారుడి వివాహనికి పెళ్లి కానుక పంపారు. అయితే యువగళం పాదయాత్ర సందర్భంగా కాపుగున్నేరి హరిజన వాడకు చెందిన పంటగాని తులసి, వెంకటేష్ కుమారుడి వివాహ నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును వారి వివాహానికి ఆహ్వానించారు. అందువల్ల యువగళం పాదయాత్ర కారణంలో వున్న లోకేష్ బాబు, సుధీర్ రెడ్డి లు హాజరు కాలేక పోయిన కారణంగా ,రాష్ట్ర మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి సతీమణి బృధమ్మ హాజరై లోకేష్ బాబు పంపిన పట్టు వస్త్రాలను నూతన వధూవరులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్ ,యూనిట్ ఇంచార్జి జగదీశ్వర్ రెడ్డి,వెంకటేష్ ,రాజశేఖర్ రెడ్డి ,మల్లీశ్వరమ్మ ,చంద్రమ్మ ,వంశి అయ్యోరు, మంహింద్ర పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు.

## అటవీ భూములను డైవర్షన్కు తన వంతు సహకారం అందిస్తాం



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): అటవీ సంరక్షణ చట్టం-1980 కి అనుగుణంగా అటవీ భూములను డైవర్షన్కు తన వంతు సహకారం అందిస్తానని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజుపాలెం మండలం కొండమూడు ప్రాంతంలో పట్టా భూముల పంపిణీ కై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సుమారు 289 కుటుంబాలు అటవీ భూములలో నివసిస్తున్నారని అందులో 20 నుంచి 30 కుటుంబాలు గిరిజనలు ఉన్నారన్నారు .గిరిజనులకు సంబంధించి ఆర్ ఓ ఎఫ్ ఆర్ క్రింద ఇళ్ల పట్టాల మంజూరు కై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 2005 సంవత్సరానికి ముందు నుండి ఉన్న వారికే అర్హత ఉంటుందన్నారు. మిగిలిన కుటుంబాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అటవీ సంరక్షణ చట్టం- 1980 అనుగుణంగా ప్రతిపాదన సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఆయన అటవీ భూములను అనుభవిస్తున్న వారి వివరాలను త్వరితగతిన సర్వే నిర్వహించి నివేదికను అందించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి రాజకుమారి, డి ఎఫ్ ఓ రామచంద్రరావు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, మండల వెన్యూ అధికారి నళిని తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి నాయి బ్రాహ్మణులను నయ వంచన చేశారు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): నాయి బ్రాహ్మణులను సీఎం జగన్ రెడ్డి అన్ని విధాల మోసం చేశారని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నిధులను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలోని ఓ సెలూన్ షాప్ లో స్వయంగా ఆయన రైజర్ తో గడ్డం చేస్తూ....నాయి బ్రాహ్మణుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ...నిధులు లేని కార్పొరేషన్ చైర్మన్ పదవులను కేటాయించి చైర్మన్ లకు విధులు లేకుండా చేశారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల వరకు కార్పొరేషన్ లోన్ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ లోన్లకు పంగనామం పెట్టిందన్నారు. జగన్ పాదయాత్రలో నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తానని అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపించారని విమర్శించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలు పులివెందులకు సాగనంపాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇశ్రాయేలు.. ఘనంగా సత్కరించిన కొప్పుల బాబి



అల్లవరం పిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇశ్రాయేలును అమలాపురం టౌన్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ కమిటీ అధ్యక్షులు కొప్పుల బాబి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మి ఇజ్రాయులకు స్థానిక ఎమ్మెల్యే కోటాలో ఆ పార్టీ స్థానం కల్పించిన విషయం తెలిసిందే. అయితే శనివారం ఉదయం అమలాపురం టౌన్ ఎస్సీ ఎస్టీ కమిటీ అధ్యక్షులు కొప్పుల బాబి ఆధ్వర్యంలో ఆయనకు దుస్సాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. బాబి ఈ సందర్భంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొమ్మి ఇశ్రాయేలు కు ఎమ్మెల్సీ గా అవకాశం రావడం అమలాపురం టౌన్ అధ్యక్షుడిగా ఆనందం వ్యక్తం పరిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా ముందు ముందు ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నానని, జాతికి అంకితభావంతో పనిచేసి మంచి మన్ననలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తొమ్మండ్ర గోపి, మరియు ఆయన కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ ఐ టి ఐ కళాశాలలో ఉచిత శిక్షణ: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: జగ్గంపేట ప్రభుత్వ ఐ టి ఐ కళాశాలలో ఉపాధి కల్పన ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ప్రధానమంత్రి కౌశల్ వికాస పథకం ద్వారా ఎలక్ట్రికల్ అసిస్టెంట్ గా ఉచిత శిక్షణనిస్తున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుకొని పాసైనా లేదా పాసు కాకపోయినా 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు అన్నారు. ఈ శిక్షణ రోజుకు 3 గంటల పాటు నాలుగు నెలలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జగ్గంపేట పరిసర ప్రాంత ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణను ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలియజేసారు.

## రామోజీ !ఈనాడును తెలుగుదేశం పార్టీ మీడియాగా ప్రకటించండి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :ప్రభుత్వం మీద అదే పనిగా అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రభుత్వ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా వార్తలు ప్రచురిస్తూ, మీడియాలో చూపించడం తీవ్రంగా ఖండిస్తున్నామని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ మీడియా సమావేశంలో అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏజండానే ఈనాడు ఏజండాగా రామోజీరావు గారు ముందుకు తీసుకువెళుతున్నారని, ఇది సరైనది కాదన్నారు. రామోజీ రావు గారు ఈనాడు మీడియా తెలుగుదేశం పార్టీ మీడియాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతే గాని జర్నలిజం ముసుగులో అసత్యాలు ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీకి పనిచేస్తే ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. రామోజీరావు గారు మీ వయస్సు 90 పైబడిందని ఈ వయస్సులో కూడా కులాభిమానంతో ఇలా దిగజారి పోయి మీ అనుభవాన్ని, మీ వయస్సుకు ఉన్న గౌరవాన్ని దిగజార్చుకోవద్దని అన్నారు. ఈనాడు పత్రికకు ఒక విలువ ఉండేదని మొన్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి గారిని కొట్టిన వార్త మీరు రెండు ఏళ్ళ క్రితం ఫోటోలను ప్రచురించడం మీ దిగజారుడు చర్యను బయటపెట్టిందన్నారు. మీ ఈ పేపర్లో ఆ ఫోటోలు మార్చడం, మీ పత్రికలోనే తప్పుకు చింతిస్తున్నామని ప్రకటించడం ఈనాడు భవిష్యత్ లో మీతో పాటే కనుమరుగు అవుంది అనడానికి నిదర్శనం అన్నారు. ఇప్పటి కైనా మీ వైఖరి మార్చుకొని పత్రికావిలువలు కాపాడదండని లేకపోతే మా సోషల్ మీడియా సైన్యం మీ దుశ్చర్యలు ఎండగట్టి మీ పత్రికకు ప్రజలు కూడా చరమ గీతం పడుతారన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎంపీటీసీ ఆకుల శ్రీధర్, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కొల్లు ఏసు తదితరులు పాల్గొన్నారు.

## నా ఇష్టం నేను ఆక్రమించు కుంటా ఏమి చేస్తారో చూస్తా



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 25: బాపట్ల రూరల్ మూలపాలెం వెళ్ళే మార్గంలో ఉన్నా జగన్నన కాలనీ దగ్గర ఉన్న మురుగు నీరు పోవటానికి వీలు లేకుండా చేస్తున్న ఆక్రమణ దారులు. వీరికి అడ్డు నిలిచేది ఎవరు మాకుఅడ్డు చేప్పేది ఎవరు మాతో పెట్టుకుంటే అంతే,అంటున్నాఆక్రమణదారులు .వీరికి అండగా నిలిచిన కొంత మంది నాయకులు నేను అధికార పార్టీ నాయకుడు నన్ను ఎవరు ఆపుతారో చూస్తానంటున్నా వైనం. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.వీరికి కూడా ముట్టవలసినది ముట్టిందంటున్న ఆక్రమణ దారులు. వీరికి అండగా నిలిచిన అధికారి ఎవరు తరువాత కథనంలో తెలుసుకుందాం

## తేదేపా రాష్ట్ర కార్యదర్శిగా వేంద్ర శ్రీనివాస్



భీమవరం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ భీమవరం పట్టణ కన్వీనర్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వేంద్ర శ్రీనివాసును రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చంనాయుడు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా వేంద్ర శ్రీనివాస్ టిడిపి నాయకులతో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధిలను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ వేంద్ర శ్రీనివాస్ పట్టణ కన్వీనరుగా, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందున రాష్ట్ర కమిటీకి ప్రతిపాదన పంపామని రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కే.అచ్చం నాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారథి మాట్లాడుతూ భీమవరం పట్టణ టిడిపి బీసీ సెల్, లీగల్ సెల్ నాయకునిగా పార్టీలో అనేక పదవులు చేపట్టి రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమితులైనందుకు అభినందించారు. వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ రూపొందించిన అన్ని కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తనకు పదవి రావడానికి కారణమైన తోట సీతారామలక్ష్మి, మెంటే పార్ధసారధి, అధినేత నారా చంద్రబాబు, జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చంనాయుడులకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లబోయిన సుబ్బారావు, మైలాబత్తుల ఐజాక్ బాబు, గంటా త్రిమూర్తులు, చల్లబోయిన గోవింద్, పంతం వెంకటసతీష్, గూడూరి రామకృష్ణ, మద్దుల రాము, బొక్కా సూరిబాబు, కోండ్రు శ్రీనివాస్, వీరమల్లి సూరిబాబు, మల్లువలస రాము, లంకి చిన్ని, కటికల పల్లారావు, కముజు హరిబాబు, మద్దుల మూర్తి, ములుగుర్తి శివాని, కాసాని రామాంజనేయులు, విజ్జురోతి రాఘవులు, పాల శ్రీరామదాసు, గూడూరు సుబ్బారావు, పాల రామకృష్ణ చల్లబోయిన కిరణ్ కుమార్, మాంతి గణపతి, దొంగ వెంకటేశ్వరరావు, నెదునూరి గంగాధర్, బండి రాజేష్, పడమట సోమేశ్వరరావు, మాత సురేష్, జంపన ధనరాజు, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, ఐఏఎస్ యాదవ్, పడమట నరసింహమూర్తి, చింతపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు వేగవంతం చేయాలి లబ్ధిదారులతో అధికారులు...



గోకవరం ప్రజాపాలన ఫిబ్రవరి 25: గృహ నిర్మాణ వారోత్సవాల సందర్భంగా శనివారం గోకవరం మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పి. వీణాదేవి మండలంలోని గుమ్మల దొడ్డి, వెదురుపాక గ్రామాల్లోని హౌసింగ్ లేఔట్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు తాము నిర్మాణం చేపట్టిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండలంలో మొత్తం 325మంది లబ్ధిదారులు వివిధ స్థాయిలో గృహ నిర్మాణ పనులు చేపడుతున్నారని సదరు లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణానికి అవసరమైన సిమ్మెంటు, స్టీలు మొదలగు సామాగ్రిని హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా సరఫరా చేస్తున్నారని వాటిని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ త్వరగా.. గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డెవలప్మెంట్ ఆఫీసర్ వీణాదేవి లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. మార్చి 2023 నాటికి మండల పరిధిలో 150 గృహాల నిర్మాణాలు పూర్తి కావాలని ఇంజనీరింగ్ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు డెవలప్మెంట్ ఆఫీసర్ వీణాదేవి ఆదేశించారు. గ్రామ వాలంటీర్లు ప్రతి ఒక్క లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస దొర, ఈ పి ఆర్ డి ఓ రాజేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ హరిబాబు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## 2500 మెస్ ఛార్జీలు పెంచాలి: ఎస్ఎఫ్ఐ డివిజన్ కా ర్యదర్శి గోపి నాయక్




నందిగామ ఫిబ్రవరి 65 ప్రజాపాలన ప్రతినిధి::రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ మరియు గురుకుల హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు 3,4 తరగతు లకు 1150రూ5 నుంచి 10 తరగతులకు 1400 రూ,, ఇంటర్ ఆ పై చదువులకు విద్యార్థులకు 1600 రూపా యలు పెంచినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంద ర్భంగా ఎస్ ఎఫ్ ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గో పి నాయక్ మాట్లాడుతూలి మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి ఐదు సంవత్సరాలు అవుతుంది అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో నిత్యావసర సరుకుల ధ రలు ప్రతిరోజూ పెరిగాయి.కరోనా తర్వాత నిత్యవస ర ధరలువిపరీతంగా పెరిగితే రాష్ట్ర ప్రభుత్వంమాత్రం మేస్ చార్జీలు నామాత్రంగా పెంచిందన్నారు.ఫుడ్ క మిషన్ ఛైర్మెన్ తనిఖీ చేయడంతో పాటు రోజుకి 37 రూపాయలతో 3 పూటలా పౌష్ఠికాహారం ఎలా సాధ్య మో చెప్పాలన్నారు.దానికి తోడు ఇచ్చిన నూతన మె నుకిపెంచినఛార్జీలుఏమాత్రంసరిపోవన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో సంక్షేమఎ హాస్టల్లో పౌష్టికాహారం అందా లంటే నెలకి 2500 రూపాయలు పెంచాలని వారు డి మాండ్ చేశారు.ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని,అదేవిధంగా గత రెండేళ్ల నుండి కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదని వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివి జన్ అధ్యక్షుడు పార్టీ రవికుమార్,ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వేల్పుల వంశీ,మార్కాపుడి రవి, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పిలుపునిచ్చిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి**



శ్రీకాలహస్తి ప్రజాపాలన ప్రతినిధి : శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన "నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం"లో పాల్గొని ప్రసంగించిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి గారు మాట్లాడుతూ 13-03-2023 తేది జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి నాయకుడు కూడా మన సాదారణ ఎన్నికల మాదిరిగానే భావించి, కష్టపడి పనిచేసి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో పోటీ చేస్తున్న శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సమావేశంలో తెలిపారు.శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నాకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవని, నా పేరు మాత్రమే ఉంటుందని, దాని ఎదురుగా 1 అనే అంకెను మాత్రమే వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత - 1 ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ లు, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో ప్రెసిడెంట్, పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు. కార్యదర్శుల, మహిళా విభాగం అధ్యక్షురాలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆనందపురం జంక్షన్ లో జనసేన క్రియాశీలక సభ్యత్వం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 25:ఆనందపురం జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు ఎక్స్ ఆర్మీ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీ ఐదు లక్షల ఇన్సూరెన్స్ మూడో విడతలో భాగంగా ఆనందపురం జంక్షన్ పువ్వులు మార్కెట్ దగ్గర అనందపురం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నూతన సభ్యత్వాలు పాత సభ్యత్వాలు రెన్యువల్ నమోదు చేసి పాలసీదారులకు బీమా పాలసీల గురించి వివరించారు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ చరిత్రలో ఇప్పటివరకు 500 రూపాయలతో ఐదు లక్షల ప్రమాద బీమా పాలసీ ఏ పార్టీ నాయకుడు కూడా కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా భరోసా కల్పించలేదని అది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒకరికే సాధ్యం అని, అందరూ పాలసీ తీసుకొని వారి కుటుంబాలకు అండగా జనసేన పార్టీ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు (ఎక్స్ ఆర్మీ), దుక్క వెంకటరావు, కొయ్య నాని, తెడ్లాపునర్సింగరావు, తాడివాడ శివకృష్ణ, ఆల్తి అప్పలరాజు, సురేష్ శాఖరి.శ్రీనుబాబు ,కృష్ణయ్య నాయకులు సైనికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి రేషన్ డీలర్ల కృతజ్ఞతలు



భీమవరం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) :పశ్చిమగోదావరి జిల్లా రేషన్ డీలర్ల సమావేశాన్ని శనివారం భీమవరం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహించారు. జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు అధికారి వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రభుత్వం రేషన్ డీలర్ల పట్ల సానుకూలంగా స్పందించి రేషన్ డీలర్ల షాపు వద్దకు వచ్చిన లారీ నుండి దిగుమతి చేసుకొనే రేషన్ సరుకుల హమాలీ చార్జీలను రద్దు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు లకు అభినందనలు తెలియజేస్తూ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏ.ఎస్.ఓ రవిశంకర్, కార్యదర్శి శిరం నాగార్జున, కోశాధికారి పెరుమాళ్ళ సూర్యచంద్రరావు, ఉపాధ్యక్షులు మద్ది వెంకటసుబ్బయ్య, భీమవరండివిజన్ అధ్యక్షుడు దొంగ కృష్ణ, మరియు మండల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర రేషన్ డీలర్ల సంయుక్త కార్యదర్శి సమయమంతుల సర్వేశ్వరరావు, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కృష్ణుని పాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం...



గోకవరం ప్రజాపాలన ఫిబ్రవరి 25.:గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతులు చంటిబాబు ఆదేశాల మేరకు పసర్లపూడి సుబ్బారావు జాన్ వెస్లీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్,. క్రిస్టియన్ మైనారిటీ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్, వైకాపా మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఏసురత్నం, వైకాపా నాయకులు బిజ్జి రాజు, మచ్చా మోహన్, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థనా విభాగపు అధ్యక్షురాలుగా పాస్టర్ మేరీ లక్ష్మి



నందిగామ ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి : స్థానిక చెరువుకట్ట బజారులోని ఎల్-షధ్దాయి ప్రార్థనా మం దిరం నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ అధ్యక్షతన జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఎన్సిసిలో ఉన్న 17 విభా గాలు, వాటి కార్యవర్గ సభ్యుల ఎంపిక గురించి చర్చిం చడం జరిగినది. అందులో భాగంగా యన్.టి.ఆర్. జి ల్లా ప్రార్థనా విభాగపు అధ్యక్షురాలుగా పాస్టర్ కూసం. మేరీ లక్ష్మి ని నియమిస్తూ నియామక పత్రాన్ని గుర్తిం పు (ఐడెంటిటీ) కార్డును అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మేరీ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో అన్ని మండలాలలో ప్రార్థన విభాగపు కార్యవర్గ సభ్యులు నియమించి ప్రా ర్థన సమావేశాలను ఏర్పాటు చేస్తానని జిల్లాలోని పా స్టర్లు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావే శంలో కోస్టల్ కోఆర్డినేటర్ పాల్ శంకర్ రెడ్డి, న్యాయ విభాగపు రాష్ట్ర అధ్యక్షులు మట్టా ప్రసాద్, మేధావి భాగపు రాష్ట్ర అధ్యక్షులు గంటా విజయ కుమార్ త దితరులు పాల్గొన్నారు.



## 2024 సంక్రాంతికి

## సీనియర్ హీరోల సందడి..!




మన అభిమాన నటుల సినిమాలు వస్తున్నాయంటే కచ్చితంగా థియేటర్లకు వెళ్లి మరీ సినిమా చూస్తాం. ఈ మధ్య సీనియర్ హీరోల హవా కాస్త తగ్గిందనే చెప్పాలి. కానీ వచ్చే ఏడాది సంక్రాంతికి మాత్రం స్టార్ సీనియర్ హీరోలు థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. నాగార్జున వెంకటేష్ కమల్ హాసన్ లు తమ చిత్రాలతో అభిమానుల్ని ఊర్రూతలూగించడానికి రెడీ అయిపోతున్నారు. అయితే ఆ సినిమాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. టాలీవుడ్ సీనియర్ మన్మథుడు నాగార్జున ధమాకా మూవీ రచయిత ప్రసన్న కుమార్ డైరెక్షన్ లో ఓ సినిమా చేయబోతున్నారు. మల్టీ స్టారర్ గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో అల్లరి నరేష్ కూడా నటిస్తున్నారట. అంతే కాదండోయ్ హీరో రాజ్ తరుణ్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడట. కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కనున్న ఈ చిత్రం 70 80ల నాటి పీరియాడికల్ డ్రామాగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. విక్టరీ వెంకటేష్ పాన్ ఇండియా చిత్రం సైంధవ్ గురించి అందరికీ తెలిసిందే. అయితే హీరోగా వెంకీకి ఇది 75వ సినిమా. "హిట్" సినిమా డైరెక్టక్ శైలేష్ కొలను వెంకీ కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో వెంకటేష్ సాల్ట్ అండ్ పెప్పర్ స్టైల్ లో కనిపించ బోతున్నారు. నిహారిక ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై వెంకట్ బోయినపల్లి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని శైలేష్ కొలను తెలుగుతో పాటు తమిళ హిందీ కన్నడ మలయాళ బాషల్లో వచ్చే సంక్రాంతికి రిలీజ్ చేయబోతున్నట్లు సమాచారం. స్టర్ హీరో కమల్ హాసన్ డైరెక్టర్ శంకర్ కలయికలో వచ్చిన భారతీయుడుకు కొనసాగింపుగా భారతీయుడు 2 వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాలో కమల్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్ ను ప్రకటించగానే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఎప్పుడెప్పుడు సినిమా విడుదలవుతుందా అని తెగ వేచి చూస్తున్నారు. ఇలాంటి వారందరి కోసమే వచ్చే ఏడాది సంక్రాంతి రోజున సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

## విశ్వక్ సేన్ 'ధమ్కీ' మూవీ లేటెస్ట్ అప్ డేట్




టాలీవుడ్ లో యువనటుడిగా ప్రస్తుతం పలు సక్సెస్ లతో పాటు ఆడియన్స్ నుండి మంచి క్రేజ్ తో దూసుకెళ్తున్నారు విశ్వక్సేన్. ఇటీవల అశోకవనంలో అర్జున కళ్యాణం, ఓరి దేవుడా వంటి సినిమాల విజయాలతో మంచి జోరుమీదున్న విశ్వక్సేన్ ప్రస్తుతం తన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న భారీ పాన్ ఇండియన్ మూవీ ధమ్కీ. యువ భామ నివేత పేతురేజ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల సాంగ్ తో పాటు ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు క్రియేట్ చేసాయి. నిజానికి ఫిబ్రవరి 17న రిలీజ్ కావాల్సిన ఈ సినిమా కొన్ని కారణాల వలన కొన్నాళ్ళు వాయిదా పడింది. అయితే విషయం ఏమిటంటే, నేటితో ఈ మూవీ షూటింగ్ మొత్తం పూర్తి అయిందని యూనిట్ అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఆకట్టుకునే థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి లో రిలీజ్ కి రెడీ అవుతోంది.

# సలార్ తర్వాత మరే బిగ్ మూవీ రాదంట!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న సలార్ సినిమాపై భారీ అంచనాలున్న విషయం తెలిసిందే. ఈ బిగ్గెస్ట్ మూవీ గురించి ఏ చిన్న అప్డేట్ వచ్చినా ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు కన్నడ భాషలతో పాటు ఇతర అన్ని భాషల్లోనూ గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు వేస్తోంది మూవీ టీం. అయితే రిలీజ్ సమయంలో ఇతర బిగ్ మూవీస్ రాకుండా జాగ్రత్త పడుతున్నారట నిర్మాతలు. సలార్ మూవీ మోస్ట్ బిగ్గెస్ట్ మూవీగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ మూవీ కరెక్టు టైం కే రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సలార్ మూవీ రిలీజ్ అవుతున్న సమయంలో మరే బిగ్ మూవీ లేకుండా జాగ్రత్త పడుతున్నారట నిర్మాతలు. సలార్ విడుదల అయిన తర్వాత మరో 3 వారాల పాటు మరో పెద్ద సినిమా రాకుండా చూసుకుంటున్నారట. కేవలం తెలుగు కన్నడలో మాత్రమే కాకుండా మరే ఇతర భాషలకు చెందిన మూవీస్ కూడా రాకుండా ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం వస్తోంది. ఈ పాన్ ఇండియా ప్రాజెక్టు దాదాపు పూర్తి అయినట్లు తెలుస్తోంది. దాదాపు పూర్తి కావొచ్చిన సలార్ మూవీ రన్ టైం 3 గంటలు ఉందని అంటున్నారు. సలార్ సినిమా షూటింగ్ ఈ ఏడాది మే కల్లా పూర్తి అవుతుందని సమాచారం. ఈ వార్తల్లో నిజముంటే అనుకున్న సమయానికే సలార్ వస్తుందని అనుకోవచ్చు. బాహుబలితో ప్రభాస్ కేజీఎఫ్ తో ప్రశాంత్ నీల్ బంపర్ హిట్లు అందుకున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్ లో వస్తున్న మూవీ కావడంతో కలెక్షన్ల అంచనాలు ఇప్పుడే నెలకొన్నాయి. ఇప్పుడు కొత్తగా ఎప్పుడూ లేనిది వెయ్యి కోట్ల క్లబ్ అంటూ అంచనాలు వస్తున్నాయి. సలార్ మూవీ వెయ్యి కోట్ల క్లబ్ లో చేరుతుందని మూవీ మేకర్స్ తో పాటు ప్రభాస్ ప్రశాంత్ నీల్ ఫ్యాన్స్ చాలా అంచనాలతో ఉన్నారు. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా వస్తున్న ఈ మూవీ కోసం సినీ ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

## 'సైంధువ్'డు కూడా అందులో భాగమేనా?



హీరో వెంకటేష్ ఈ మధ్యకాలంలో ఎక్కువగా రీమేక్ సినిమాలు సీక్వెల్స్ చేస్తూ సైలెంట్ అయ్యాడు. అయితే ఆయన శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ అనే ఒక ప్రాజెక్టు ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. హిట్ సిరిస్ సినిమాలతో ఆకట్టుకున్న శైలేష్ కొలను నానితో హిట్ 3 సినిమా కూడా చేయాల్సి ఉంది. కానీ ఈ మధ్యలోనే వెంకటేష్ తో ఒక ప్రాజెక్ట్ సెట్ చేసుకున్నాడు. సైంధవ్ అనే పేరుతో ఈ సినిమా ఈ మధ్యనే సెట్స్ మీదకు కూడా వెళ్ళింది. సినిమా పట్టాలెక్కకముందే ఒక గ్లింప్స్ కూడా విడుదల చేసింది సినిమా యూనిట్. ఈ గ్లింప్స్లో ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ అనే విషయాన్ని కొంతమేర చెప్పగానే చెప్పేసింది. అయితే ఈ సినిమా నేపథ్యం గురించి వెంకటేష్ పాత్ర గురించి కానీ సినిమా యూనిట్ ఇప్పటివరకు ఎలాంటి హింట్స్ బయటికి ఇవ్వలేదు. అయితే టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్న దాని మేరకు ఈ సినిమా కూడా హిట్ ఫ్రాంచేసిలో లాగానే ఉంటుందని హిట్ అనే పేరు పెట్టలేదు తప్ప... సైలెంట్ గా ఎక్కించిన గత రెండు సినిమాల మాదిరిగానే ఇది కూడా ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లా అనిపిస్తుందని అంటున్నారు. ఇక ఈ సినిమాలో వెంకటేష్ ఒక పోలీస్ ఆఫీసర్ గా నటించబోతున్నాడని తెలుస్తోంది. నిజానికి హిట్ సహా హిట్ 2 సినిమాల్లో కూడా హీరోలు పోలీస్ అధికారులే. సాధారణ పోలీసులు కాకుండా ఒక స్పెషల్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఆ డిపార్ట్మెంట్లో పోలీసులుగా ఉన్నట్లుగా శైలేష్ కొలను చూపించారు. ఆ రెండు సినిమాల్లోనూ మర్డర్ కేస్ ని హీరోలు సాల్వ్ చేయడానికి ప్రయత్నిస్తారు. వెంకటేష్ సినిమా కూడా దాదాపు అలాగే సాగిపోతుందని అంటున్నారు. కాకపోతే హిట్ అనే పదం కనిపించకుండా సైంధవ్ అనే కొత్త పేరు తీసుకొచ్చారని తెలుస్తోంది. నాని నిర్మాత కాబట్టి ఆ పేరు ఇక్కడ వాడుకునే అవకాశం లేక సైంధవ్ అనే కొత్త పేరు తెరమీదకు తీసుకొచ్చారని అంటున్నారు. అయితే ఇందులో నిజాలు ఏ మేరకు ఉన్నాయి అనేది సినిమా విడుదలయితే కానీ చెప్పలేం.

# శ్రీలంక అమ్మాయిని పెళ్లాడనున్న శింబు?



నటుడు నిర్మాత గాయకుడు శింబు తనదైన ప్రతిభతోనే కాకుండా నిరంతర వివాదాలతోను హెడ్ లైన్స్ లో నిలుస్తున్నాడు. వాస్తవానికి అతడు వివాదాలతోనే ఎక్కువగా లైమ్ లైట్ లో ఉంటాడు. శింబు గతంలో నయనతార - హన్సికలతో డేటింగ్ చేసిన సంగతి తెలిసినదే. పలువురు నటీమణులతో అతని శృంగార సంబంధాల గురించి మీడియాలో నిరంతరం కథనాలొస్తూనే ఉన్నాయి. కానీ ఇవేవీ పెళ్లి వరకూ దారి తీయలేదు. అతడి లైఫ్ ఆద్యంతం నయనతార - హన్సికలతో అతని శృంగార సంబంధం ఎక్కువగా చర్చనీయాంశమైంది. వివాదాల కారణంగా కొంత కాలం నటనకు విరామం ఇచ్చిన అతడు ఇటీవలే పరిశ్రమకు తిరిగి వచ్చారు. మొన్నటికి మొన్న వెంటు తానంత కాదు సినిమా విడుదల కాగా.. త్వరలో అతడు నటించిన మరో పది సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. శింబుకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా గాల్స్ లో బోలెడంత క్రేజ్ ఉంది. అదే క్రమంలో అతడి పెళ్లి గురించి రకరకాల ఊహాగానాలు ప్రచారమవుతున్నాయి. తమ ఫేవరెట్ హీరో పెళ్లి కోసం అతని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇంతలోనే శింబు తండ్రి టి.రాజేందర్ త్వరలో తన కుమారుడు పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటించారని.. అయితే శింబు అందుకు ఇష్టపడలేదని కథనాలొస్తున్నాయి. ఈ డైలమా నడుమ అతని పెళ్లి వార్త పరిశ్రమలో దావానంలా వ్యాపించింది. శింబు ప్రస్తుతం కోటీశ్వరుడైన ఓ బిజినెస్ మేన్ కుమార్తెతో డేటింగ్ చేస్తున్నాడని ఊహాగానాలు సాగుతున్నాయి. ఆ అమ్మాయి శ్రీలంకకు చెందిన మెడికల్ స్టూడెంట్ అని శింబుకి వీరాభిమాని అని చెబుతున్నారు. ఆమె తండ్రి అనేక వ్యాపారాల్లో అజేయంగా ఎదిగిన గొప్ప వ్యాపారవేత్త. శింబు స్వగతంలోకి వెళితే.. అసలు పేరు శిలంబరసన్ థెసింగు రాజేందర్. తమిళ చిత్ర పరిశ్రమలో ఆల్ రౌండర్ గా పాపులర్. నటుడిగా- కథా రచయితగా- సంగీత దర్శకుడిగా- రచయితగా- గాయకుడిగా- అద్భుతమైన డ్యాన్సర్ గా- దర్శకుడిగా- నిర్మాతగా తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. తన ప్రతిభతో కష్టపడి చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసాడు. అతను అనేక వివాదాలను ఎదుర్కొన్నాడు. కానీ అతని నైపుణ్యం .. అభిరుచితో నటుడిగా కెరీర్ ని సాగించగలిగాడు. తమిళ చిత్రసీమలో బాలనటుడిగా అరంగేట్రం చేయడంతో పరిశ్రమలో ప్రయాణం చాలా చిన్న వయస్సులోనే ప్రారంభమైంది. అతను 2002 సంవత్సరంలో కాదల్ వసుత్తిల్లై చిత్రంలో ప్రధాన పాత్రలో అద్భుతమైన పాత్ర పోషించిన తర్వాత పరిశ్రమలో విపరీతమైన ప్రజాదరణ పొందాడు. ఇప్పుడు శింబు పెళ్లి దగ్గర పడుతుండడంతో తదుపరి కొత్త ప్రాజెక్ట్ లు చేస్తాడా లేక వాయిదా వేస్తాడా? అంటూ అభిమానుల్లో చర్చ మొదలైంది.

## మహేష్ 28" ఫస్ట్ లుక్ పై సాలిడ్ బజ్.!



మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా మన యంగ్ హీరోయిన్ శ్రీ లీల మరియు పూజా హెగ్డే లు హీరోయిన్స్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం కోసం తెలిసిందే. మరి భారీ బడ్జెట్ తో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై అనేక అంచనాలు నెలకొనగా పలు ఇబ్బందులు తర్వాత ఫైనల్ గా ఫుల్ ఫ్లెడ్జ్ షూటింగ్ లోకి అయితే దిగింది. మరి ఈ సినిమా నుంచి అయితే ఆల్రెడీ ఈ ఉగాది కానుకగా మేకర్స్ అదిరే ట్రీట్ లు రెడీ చేస్తున్నట్టుగా బజ్ వచ్చింది. ఇప్పుడు దీనికి అదనంగా మరింత ఇంట్రెస్టింగ్ టాక్ అయితే వినిపిస్తుంది. ఈ ఉగాది కానుకగా టైటిల్ తో పాటుగా సూపర్ స్టార్ మహేష్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా రిలీజ్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా సినీ వర్గాలు ఇప్పుడు చెప్తున్నాయి. మరి దీనిపై అధికారిక అప్డేట్ ఏమన్నా వస్తుందేమో చూడాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com